RNI No: TGTEL/25/A2649

VOICE OF PRAJALU

# వాయిస్

ప్రజల గొంతుక - నిజం కోసం..

ఆఫ్ ప్రజలు

HYDERABAD RANGAREDDY NALGONDA MAHABOOBNAGAR MEDAK KHAMMAM KARIMNAGAR WARANGAL NIZAMABAD ADILABAD

హైదరాబాద్ | సోమవారం, మే 4, 2026 | తెలుగు దినపత్రిక | సంపుటి:1 | సంచిక : 26 | పేజీలు: 8 | వెల : రూ.1



తిరుమలలో పెరిగిన రద్దీ.. ఏటీజీహెచ్ వరకు క్యూలైన్లు

# ఆదాయం పెంపే లక్ష్యంగా నేడు రాష్ట్ర కేబినెట్

భూముల మార్కెట్ విలువల పెంపుపై కీలక నిర్ణయం అవకాశం

ఆర్థిక భారం తగ్గించే మార్గాలపై మంత్రివర్గం ఫోకస్

రుణాల రీస్ట్రక్చర్, ఆదాయ లీకేజీల అరికట్టుపై చర్చ

ఉద్యోగుల బకాయిల చెల్లింపుకు రోడ్‌మ్యాప్ సిద్ధం చేసే సూచనలు

ఎజెండాలో తుమ్మిడిహెట్టి బరాజ్ సహా పలు కీలక అంశాలు



హైదరాబాద్: రాష్ట్ర ప్రభుత్వానికి పెరుగుతున్న ఆర్థిక భారం, అనివార్య ఖర్చుల నేపథ్యంలో ఆదాయ వనరుల పెంపుపై కీలక నిర్ణయాలు తీసుకునేందుకు రాష్ట్ర మంత్రివర్గం సోమవారం సమావేశం కానుంది. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అధ్యక్షతన మధ్యాహ్నం 3 గంటలకు సచివాలయంలో జరిగే ఈ సమావేశంలో రెవెన్యూ వనరుల విస్తరణ ప్రధాన ఎజెండాగా ఉండనుంది. ప్రభుత్వ ఆదాయాన్ని పెంచేందుకు ఏర్పాటు చేసిన మంత్రివర్గ ఉపసంఘం సమర్పించే నివేదికపై విస్తృత చర్చ జరగనున్నట్లు సమాచారం. ఇందులో భాగంగా

(మిగతా 2వ పేజీలో)



## భారత ప్రైవేట్ అంతరిక్ష రంగంలో నవశకం.. విజయవంతంగా నింగిలోకి 'మిషన్ దృష్టి'

బెంగళూరు స్టార్టప్ గెలాక్సీఐ స్పేస్ ద 'మిషన్ దృష్టి' శాటిలైట్ విజయవంతం

స్పేస్ఎక్స్ ఫాల్కన్ 9 రాకెట్ ద్వారా నింగిలోకి ప్రయోగం

దేశంలోనే ప్రైవేటుగా నిర్మించిన అతిపెద్ద శాటిలైట్‌గా రికార్డు

ఇది భారత యువత ఆవిష్కరణల పట్ల ఉన్న అభిరుచికి నిదర్శనమన్న ప్రధాని మోదీ

ప్రపంచంలోనే తొలి ఆప్టోసార్ టెక్నాలజీ కలిగిన శాటిలైట్‌గా గుర్తింపు

భారత ప్రైవేట్ అంతరిక్ష రంగంలో చారిత్రక ఘట్టం

(మిగతా 2వ పేజీలో)



## 4 రాష్ట్రాలు, ఒక కేంద్ర పాలిత ప్రాంతం అసెంబ్లీ ఎన్నికలు: నేడు కౌంటింగ్... బెంగాల్, తమిళనాడుపైనే అందరి దృష్టి

బెంగాల్, తమిళనాడు సహా ఐదు అసెంబ్లీ ఎన్నికల ఓట్ల లెక్కింపు సోమవారం

ఎగ్జిట్ పోల్స్‌లో బెంగాల్‌లో బీజేపీ, కేరళలో యూడీఎఫ్‌కు మొగ్గు, హోరాహోరీ అంచనాలు

తమిళనాడులో నటుడు విజయ్ పార్టీ టీవీకే రాకతో మారిన రాజకీయ సమీకరణాలు

కౌంటింగ్ కేంద్రాల వద్ద కనీవినీ ఎరుగని రీతిలో మూడంచెల భద్రతా వ్యవస్థ

బెంగాల్‌లోని ఫాల్టాలో రీపోలింగ్ కారణంగా 293 స్థానాలకే ఓట్ల లెక్కింపు

న్యూఢిల్లీ: దేశవ్యాప్తంగా తీవ్ర ఉత్కంఠ రేపిన 4 రాష్ట్రాలు, ఒక కేంద్ర పాలిత ప్రాంతం అసెంబ్లీ ఎన్నికల ఫలితాలకు సమయం ఆసన్నమైంది. పశ్చిమ బెంగాల్, అసోం, తమిళనాడు, కేరళ, పుదుచ్చేరి అసెంబ్లీ ఎన్నికల ఓట్ల లెక్కింపు ప్రక్రియ నేడు ఉదయం 8 గంటలకు ప్రారంభం కానుంది. మొత్తం 823 అసెంబ్లీ స్థానాల భవితవ్యాన్ని తేల్చే ఈ లెక్కింపు కోసం ఎన్నికల సంఘం అన్ని ఏర్పాట్లను పూర్తి చేసింది. ఏప్రిల్ నెలలో పలు దశల్లో ఈ రాష్ట్రాల్లో పోలింగ్ జరిగిన విషయం తెలిసిందే. ఈ ఐదు రాష్ట్రాల్లో అందరి దృష్టి

(మిగతా 2వ పేజీలో)



## నన్ను డీజీపీగా చూడాలన్న కోరికే అమ్మను బతికించింది: సీవీ ఆనంద్

తల్లిని కలిసి ఆశీస్సులు తీసుకున్న తెలంగాణ నూతన డీజీపీ సీవీ ఆనంద్

గతంలో తన తల్లి తీవ్ర అనారోగ్యంతో బాధపడ్డారని వెల్లడి

కొడుకును డీజీపీగా చూడాలన్న కోరికే ఆమెను కాపాడిందని భావోద్వేగం

ప్రస్తుతం ఆమె కోలుకున్నారని, ఇద్దరం సంతోషంగా ఉన్నామని వెల్లడి



## మధ్యప్రదేశ్ ప్రమాదంతో అప్రమత్తం.. తెలంగాణలో బోటింగ్‌పై కఠిన నిబంధనలు

మధ్యప్రదేశ్ ప్రమాదం నేపథ్యంలో తెలంగాణలో బోటింగ్ భద్రతపై ఆంక్షలు

రాష్ట్రంలోని అన్ని బోటింగ్ కేంద్రాలకు పర్యాటక అభివృద్ధి సంస్థ కొత్త ఆదేశాలు



## హైదరాబాదులో డ్రంక్ అండ్ డ్రైవ్... 700 మందికి పైగా దొరికారు!

హైదరాబాద్, సైబరాబాద్ పరిధిలో వారాంతపు స్పెషల్ డ్రైవ్

మద్యం తాగి వాహనాలు నడుపుతున్న 700 మందికి పైగా పట్టివేత

హైదరాబాద్‌లో 445, సైబరాబాద్‌లో 283 మందిపై కేసులు

పట్టుబడిన వారందరినీ కోర్టులో హాజరుపరుస్తామని పోలీసుల వెల్లడి

తాగి ప్రమాదాలు చేస్తే కఠిన చర్యలు



## ఐదు నిమిషాల్లో దోపిడీ.. కరీంనగర్‌లో కాల్పుల కలకలం

జ్యువెలరీ షాపులో తుపాకులతో బీభత్సం సృష్టించిన దుండగులు

సిబ్బందిని మోకాళ్లపై కూర్చోబెట్టి బంగారం దోచుకెళ్లిన ముఠా

రూ.2 కోట్లకు పైగా విలువైన కేజీన్నర బంగారం అపహరణ

ప్రతిఘటించిన ఉద్యోగులపై కాల్పులు.. నలుగురికి గాయాలు

బండి సంజయ్ కార్యాలయానికి సమీపంలోనే ఘటనతో కలకలం

మహారాష్ట్రకు చెందిన పాత నేరస్తుల ముఠాపై పోలీసుల అనుమానం

కరీంనగర్: కరీంనగర్ నగరంలో ఆదివారం ఉదయం సినీ ఫక్కీలో జరిగిన జ్యువెలరీ దోపిడీ కలకలం రేపింది. తుపాకులతో వచ్చిన ఐదుగురు దుండగులు జ్యోతినగర్‌లోని పీఎంజే జ్యువెలరీస్‌లోకి చొరబడి సిబ్బందిని బెదిరించి భారీ మొత్తంలో బంగారం దోచుకెళ్లారు. అడ్డుకునేందుకు ప్రయత్నించిన ఉద్యోగులపై కాల్పులకు తెగబడటంతో నలుగురు గాయపడగా, ఇద్దరి పరిస్థితి విషమంగా ఉన్నట్లు సమాచారం. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. ఉదయం 11 గంటల సమయంలో ఇద్దరు వ్యక్తులు కస్టమర్ల మాదిరిగా షాపులోకి ప్రవేశించి

(మిగతా 2వ పేజీలో)

## ఫీజు రీయింబర్స్‌మెంట్‌పై సర్కారుకు కేటీఆర్ సవాల్

'జీఓ 7తో 14 లక్షల విద్యార్థుల భవిష్యత్తుపై దెబ్బ' అంటూ మండిపాటు

పథకాన్ని రద్దు చేసే కుట్ర జరుగుతోందని ఆరోపణ

చీకటి జీవోను వెంటనే వెనక్కి తీసుకోవాలని డిమాండ్

రూ.10 వేల కోట్ల బకాయిలను తక్షణమే విడుదల చేయాలని హెచ్చరిక

బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ విద్యార్థులతో ఉద్యమానికి సిద్ధమని స్పష్టం



హైదరాబాద్: రాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చిన జీఓ నంబర్--7పై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. ఫీజు రీయింబర్స్‌మెంట్ పథకాన్ని నిర్వీర్యం చేసి, పేద విద్యార్థులను ఉన్నత విద్యకు దూరం చేసే కుట్ర జరుగుతోందని

(మిగతా 2వ పేజీలో)



## ఆకివీడు రామాలయ పునర్నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశాం: రఘురామ

పశ్చిమ గోదావరి జిల్లా ఆకివీడులో రామాలయ పునర్నిర్మాణం

డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణంరాజు చేతుల మీదుగా భూమిపూజ

గత వివాదాల నేపథ్యంలో భారీ పోలీసు బందోబస్త్ ఏర్పాటు

ఎన్ని అడ్డంకులు సృష్టించినా ఆలయ నిర్మాణం పూర్తి చేస్తా: రఘురామ

కృష్ణశిలతో 800 ఏళ్లు నిలిచేలా ఆలయాన్ని నిర్మిస్తామని వెల్లడి

పశ్చిమ గోదావరి జిల్లా ఆకివీడులో కొంతకాలంగా వివాదాలకు కేంద్ర బిందువైన రామాలయ పునర్నిర్మాణ పనులకు ఆదివారం ఉదయం శంకుస్థాపన జరిగింది. భారీ పోలీసు బందోబస్త్ మధ్య, వేలాది మంది భక్తుల సమక్షంలో ఏపీ అసెంబ్లీ డిప్యూటీ స్పీకర్, ఉండి ఎమ్మెల్యే రఘురామకృష్ణంరాజు, ఆయన అర్ధాంగి ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఉదయం 7:14 గంటలకు నిర్ణయించిన ముహూర్తానికి శాస్త్రోక్తంగా భూమిపూజ నిర్వహించారు. ఈ సందర్భంగా

(మిగతా 2వ పేజీలో)

వాయిస్ ఆఫ్ ప్రజలు

సోమవారం, మే 4, 2026

# 4 రాష్ట్రాలు, ఒక కేంద్ర పాలిత ప్రాంతం అసెంబ్లీ ఎన్నికలు: నేడు కౌంటింగ్...

పశ్చిమ బెంగాల్, తమిళనాడుపైనే కేంద్రీకృతమై ఉంది. పశ్చిమ బెంగాల్‌లో ముఖ్యమంత్రి మమతా బెనర్జీ నేతృత్వంలోని తృణమూల్ కాంగ్రెస్, బీజేపీ మధ్య హోరాహోరీ పోరు నడిచింది. టీఎంసీ 200కు పైగా సీట్లు గెలుస్తామని ధీమా వ్యక్తం చేస్తుండగా, చాలా ఎగ్జిట్ పోల్స్ బీజేపీ విజయం సాధించే అవకాశం ఉందని అంచనా వేశాయి. మరోవైపు, తమిళనాడులో అధికార డీఎంకే కూటమి మరోసారి అధికారం నిలబెట్టుకోవాలని చూస్తుండగా, నటుడు విజయ్ నేతృత్వంలోని 'తమిళగ వెట్రి కళగం' (టీవీకే) రంగ ప్రవేశంతో రాజకీయ సమీకరణాలు ఆసక్తికరంగా మారాయి. కొన్ని పోల్స్ టీవీకే ఆధిక్యం కనబరుస్తుందని అంచనా వేయడం గమనార్హం. ఇక కేరళలో పినరయి విజయన్ నేతృత్వంలోని ఎల్డీఎఫ్‌ను కాదని, కాంగ్రెస్ నేతృత్వంలోని యూడీఎఫ్‌కు అధికారం దక్కవచ్చని పోల్స్ చెబుతున్నాయి. అసోంలో హిమంత బిశ్వ శర్మ సారథ్యంలోని బీజేపీ కూటమి సునాయాసంగా అధికారాన్ని నిలబెట్టుకుంటుందని, పుదుచ్చేరిలో ఎన్డీయే కూటమికే విజయావకాశాలున్నాయని అంచనాలు వెలువడ్డాయి.

**తమిళనాడులో భారీ ఏర్పాట్లు**

తమిళనాడులో 234 అసెంబ్లీ స్థానాల ఓట్ల లెక్కింపు కోసం భారీ స్థాయిలో ఏర్పాట్లు చేసినట్లు రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి అర్చన పట్నాయక్ తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా 62 కౌంటింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశారు. ఉదయం 8 గంటలకు పోస్టల్ బ్యాలెట్ల లెక్కింపు, 8:30 గంటల నుంచి ఈవీఎంల లెక్కింపు మొదలవుతుంది. ఈ ప్రక్రియ కోసం సుమారు 1.25 లక్షల మంది సిబ్బందిని, లక్ష మంది పోలీసులను మోహరించారు. కౌంటింగ్ కేంద్రాల వద్ద మూడంచెల భద్రతను ఏర్పాటు చేశారు. బయటి వలయంలో స్థానిక పోలీసులు, గేట్ల వద్ద రాష్ట్ర సాయుధ పోలీసులు, కౌంటింగ్ హాళ్లు, స్ట్రాంగ్ రూమ్‌ల వద్ద కేంద్ర సాయుధ పోలీసు బలగాలు పహారా కాయనున్నాయి. తొలిసారిగా, క్యూఆర్ కోడ్ ఆధారిత ఫోటో గుర్తింపు వ్యవస్థ ద్వారా మాత్రమే కేంద్రాల్లోకి అనుమతిస్తారు.




**పశ్చిమ బెంగాల్‌లో ప్రత్యేక చర్యలు**

పశ్చిమ బెంగాల్‌లోనూ ఓట్ల లెక్కింపునకు ఎన్నికల సంఘం పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు చేసింది. రాష్ట్రవ్యాప్తంగా 77 కౌంటింగ్ కేంద్రాల్లో లెక్కింపు జరగనుంది. అయితే, ఫాల్టా నియోజకవర్గంలో మే 21న రీపోలింగ్ ప్రకటించినందున, సోమవారం 294 స్థానాలకు గాను 293 స్థానాలకే ఓట్ల లెక్కింపు జరుగుతుంది. ఫాల్టా ఫలితాలు మే 24న వెలువడనున్నాయి. బెంగాల్‌లో కూడా మూడంచెల భద్రతను అమలు చేస్తున్నారు. కౌంటింగ్ రూమ్‌లలోకి కేవలం కేంద్ర బలగాలను, బయట రాష్ట్ర, కేంద్ర బలగాలను మోహరించారు. కౌంటింగ్ కేంద్రాల్లోకి మొబైల్ ఫోన్లను పూర్తిగా నిషేధించారు. 2021 ఎన్నికల తర్వాత జరిగిన హింసాత్మక ఘటనలను దృష్టిలో ఉంచుకుని, తదుపరి ఆదేశాలు వచ్చేవరకు రాష్ట్రంలో 700 కంపెనీల కేంద్ర బలగాలను కొనసాగించాలని ఈసీ నిర్ణయించింది. మొత్తం మీద, సోమవారం ఉదయం లెక్కింపు ప్రారంభమై, సాయంత్రానికి ఫలితాలపై స్పష్టత వచ్చే అవకాశం ఉంది.

# హైదరాబాదులో డ్రంక్ అండ్ డ్రైవ్... 700 మందికి పైగా దొరికారు!

**హైదరాబాద్, సైబరాబాద్ పరిధిలో వారాంతపు స్పెషల్ డ్రైవ్**

**మద్యం తాగి వాహనాలు నడుపుతున్న 700 మందికి పైగా పట్టివేత**

**హైదరాబాద్‌లో 445, సైబరాబాద్‌లో 283 మందిపై కేసులు**

**పట్టుబడిన వారందరినీ కోర్టులో హాజరుపరుస్తామని పోలీసుల వెల్లడి**

**తాగి ప్రమాదాలు చేస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరిక**



హైదరాబాద్, సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్ల పరిధిలో వారాంతంలో నిర్వహించిన స్పెషల్ డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీల్లో భారీ సంఖ్యలో మందుబాబులు పట్టుబడ్డారు. రెండు కమిషనరేట్లలో కలిపి మొత్తం 728 మంది మద్యం సేవించి వాహనాలు నడుపుతూ పోలీసులకు చిక్కారు. హైదరాబాద్ ట్రాఫిక్ పోలీసులు మే 1, 2 తేదీల్లో నిర్వహించిన తనిఖీల్లో 445 మందిని పట్టుకున్నారు. వీరిలో 371 మంది ద్విచక్ర వాహనదారులు, 26 మంది త్రీవీలర్ వాహనదారులు, 48 మంది కార్లు, ఇతర వాహనాల డ్రైవర్లు ఉన్నారు. పట్టుబడిన వారి బ్లడ్ ఆల్కహాల్ కంటెంట్ (బీఏసీ) స్థాయిల ఆధారంగా కేసులు నమోదు చేసినట్లు జాయింట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ (ట్రాఫిక్) తెలిపారు. మరోవైపు, సైబరాబాద్ ట్రాఫిక్ పోలీసులు నిర్వహించిన స్పెషల్ డ్రైవ్‌లో 283 మంది పట్టుబడ్డారు. వీరిలో 227 మంది టూ-వీలర్ డ్రైవర్లు, 39 మంది కార్ డ్రైవర్లు, 9 మంది త్రీ-వీలర్, 8 మంది భారీ వాహన డ్రైవర్లు ఉన్నారు. పట్టుబడిన వారందరినీ కోర్టులో హాజరుపరుస్తామని అడిషనల్ కమిషనర్ ఆఫ్ పోలీస్ జి. హనుమంతరావు తెలిపారు. ఈ సందర్భంగా పోలీసులు కీలక హెచ్చరికలు జారీ చేశారు. మద్యం సేవించి వాహనం నడిపి ప్రాణాంతక ప్రమాదాలకు కారణమైతే, భారతీయ న్యాయ సంహిత, 2023లోని సెక్షన్ 105 కింద కేసు నమోదు చేస్తామని సైబరాబాద్ పోలీసులు స్పష్టం చేశారు. ఈ సెక్షన్ ప్రకారం గరిష్టంగా 10 సంవత్సరాల జైలు శిక్ష, జరిమానా విధించే అవకాశం ఉందని హెచ్చరించారు. డ్రంక్ అండ్ డ్రైవ్ విషయంలో జీరో టాలరెన్స్ విధానాన్ని పాటిస్తామని, ఈ స్పెషల్ డ్రైవ్‌లు కొనసాగుతాయని పోలీసులు తెలిపారు.

# మధ్యప్రదేశ్ ప్రమాదంతో అప్రమత్తం.. తెలంగాణలో బోటింగ్‌పై కఠిన నిబంధనలు

**మధ్యప్రదేశ్ ప్రమాదం నేపథ్యంలో తెలంగాణలో బోటింగ్ భద్రతపై ఆంక్షలు**

**రాష్ట్రంలోని అన్ని బోటింగ్ కేంద్రాలకు పర్యాటక అభివృద్ధి సంస్థ కొత్త ఆదేశాలు**

**నిబంధనలు ఉల్లంఘిస్తే యూనిట్ మేనేజర్లపై వేటు తప్పదని హెచ్చరిక**

**ఓవర్ లోడింగ్, లైఫ్ జాకెట్ల విషయంలో రాజీ లేదని స్పష్టం చేసిన ప్రభుత్వం**

**ప్రతికూల వాతావరణంలో బోటింగ్ సర్వీసులు నిలిపివేయాలని ఉత్తర్వులు**



మధ్యప్రదేశ్‌లోని బార్గి రిజర్వాయర్‌లో ఇటీవల జరిగిన ఘోర పడవ ప్రమాదం నేపథ్యంలో తెలంగాణ ప్రభుత్వం అప్రమత్తమైంది. పర్యాటకుల భద్రతకు అధిక ప్రాధాన్యమిస్తూ రాష్ట్రంలోని అన్ని బోటింగ్ కేంద్రాల్లో కఠినమైన భద్రతా చర్యలను అమలు చేయాలని తెలంగాణ పర్యాటక అభివృద్ధి సంస్థ (౹+ణజ) నిర్ణయించింది. ఈ మేరకు ఆదేశాలు జారీ చేసింది. రాష్ట్రంలో పర్యాటకుల రద్దీ పెరుగుతున్నందున, బోటింగ్ కేంద్రాల్లో భద్రతా ప్రమాణాలను కచ్చితంగా పాటించాలని ప్రభుత్వం స్పష్టం చేసింది. ఇకపై ఏ చిన్న పొరపాటు జరిగినా సంబంధిత యూనిట్ మేనేజర్లు, ఇన్‌ఛార్జ్‌లే పూర్తి బాధ్యత వహించాల్సి ఉంటుందని హెచ్చరించింది. వారాంతాలు, సెలవు దినాలు, పర్యాటకుల రద్దీ ఎక్కువగా ఉండే సమయాల్లో అధికారులు తప్పనిసరిగా బోటింగ్ యూనిట్ల వద్ద భౌతికంగా హాజరు కావాలని ఆదేశించింది. బోట్లలో పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కించడం (ఓవర్ లోడింగ్), ప్రయాణికులకు లైఫ్ జాకెట్లు అందించకపోవడం వంటి ఉల్లంఘనలను ఏమాత్రం సహించేది లేదని ప్రభుత్వం తేల్చిచెప్పింది. నిబంధనలు అతిక్రమించిన వారిపై సస్పెన్షన్‌తో సహా కఠిన క్రమశిక్షణ చర్యలు తీసుకుంటామని హెచ్చరించింది. ప్రతికూల వాతావరణ పరిస్థితులు నెలకొన్నప్పుడు బోటింగ్ సర్వీసులను తక్షణమే నిలిపివేయాలని ఉత్తర్వుల్లో పేర్కొంది. ప్రతి బోటింగ్ యూనిట్‌లో ప్రథమ చికిత్స కిట్లు, రెస్క్యూ పరికరాలు, అత్యవసర ప్రణాళిక తప్పనిసరిగా ఉండాలని ఆదేశించింది. ప్రయాణికుల భద్రతే తమకు ముఖ్యమని, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఉండేందుకే ఈ కొత్త మార్గదర్శకాలను జారీ చేశామని అధికారులు తెలిపారు.

## ఆకివీడు రామాలయ పునర్నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశాం: రఘురామ



రఘురామకృష్ణరాజు మాట్లాడుతూ, ఆలయ నిర్మాణాన్ని అడ్డుకోవడానికి కొందరు కోర్టుకు వెళ్లారని, ఎన్ని అడ్డంకులు సృష్టించినా వెనక్కి తగ్గే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు. కృష్ణశిలతో సుమారు 800 ఏళ్లు చెక్కుచెదరని విధంగా ఆలయాన్ని నిర్మిస్తామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమం విజయవంతం కావడానికి సహకరించిన ప్రతి ఒక్కరికీ ఆయన సోషల్ మీడియా ద్వారా హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. గతంలో శ్రీరామనవమి సందర్భంగా ఈ ఆలయ నిర్మాణం విషయంలో రెండు వర్గాల మధ్య వివాదం చెలరేగడం, ఘర్షణలు చోటుచేసుకోవడం తెలిసిందే. ఈ అంశం హైకోర్టు వరకు వెళ్లగా, ప్రభుత్వ అనుమతులతోనే పనులు చేపట్టాలని న్యాయస్థానం సూచించింది. ఈ నేపథ్యంలో, ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా అధికారులు భారీగా పోలీసులను మోహరించారు.

## ఫీజు రీయింబర్స్‌మెంట్‌పై సర్కారుకు కేటీఆర్ సవాల్

ఆరోపించారు. ఈ మేరకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి ఆదివారం బహిరంగ లేఖ రాసిన కేటీఆర్, రాష్ట్రంలోని 14 లక్షల మంది విద్యార్థుల భవిష్యత్తుతో ప్రభుత్వం ఆడుకుంటోందని మండిపడ్డారు. విద్యను ప్రోత్సహించాల్సిన ప్రభుత్వం దానిని దెబ్బతీయడానికి ప్రయత్నిస్తోందని ఆరోపించిన ఆయన.. కేసీఆర్ హయాంలోనే కాదు, ఉమ్మడి రాష్ట్రంలో వైఎస్ రాజశేఖర్‌రెడ్డి ప్రారంభించిన ఫీజు రీయింబర్స్‌మెంట్ పథకాన్ని కూడా కాంగ్రెస్ ప్రభుత్వం కూలదోస్తోందని విమర్శించారు. పేద కుటుంబాల పిల్లలు ఉన్నత విద్యను అభ్యసించేందుకు అండగా నిలిచిన ఈ పథకాన్ని రద్దు చేయాలన్న ఆలోచనే అన్యాయమని పేర్కొన్నారు. జీఓ-7 ద్వారా ఫీజు రీయింబర్స్‌మెంట్ వ్యవస్థను పాతరేయాలనే కుటిల ప్రయత్నం జరుగుతోందని కేటీఆర్ ఆరోపించారు. రెండున్నరేళ్ల పాలనలో విద్యా వ్యవస్థను సంక్షోభంలోకి నెట్టిన ప్రభుత్వం ఇప్పుడు విద్యార్థుల ఆశలపై నీళ్లు చల్లుతోందని విమర్శించారు. గత 30 నెలలుగా ఫీజు బకాయిలు విడుదల చేయని ప్రభుత్వం.. ఇప్పుడు విద్యార్థుల ఖాతాల్లో నేరుగా డబ్బులు జమ చేస్తామని చెప్పడం నమ్మశక్యంగా లేదన్నారు. రాష్ట్రవ్యాప్తంగా రూ.10 వేల కోట్లకు పైగా ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు పేరుకుపోయాయని, వాటిని వెంటనే విడుదల చేయాలని కేటీఆర్ డిమాండ్ చేశారు. చీకటి జీఓను ఉపసంహరించుకుని విద్యార్థులకు ప్రభుత్వం క్షమాపణ చెప్పాలని కోరారు. ప్రభుత్వం వెనక్కి తగ్గకపోతే బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ విద్యార్థులతో భారీ ఉద్యమానికి దిగుతామని హెచ్చరించిన కేటీఆర్, విద్యార్థి లోకం ఆగ్రహిస్తే ప్రభుత్వం రోడ్లపై తిరగలేని పరిస్థితి వస్తుందని వ్యాఖ్యానించారు.

## నన్ను డీజీపీగా చూడాలన్న కోరికే అమ్మను బతికించింది: సీవీ ఆనంద్ భావోద్వేగం

**తల్లిని కలిసి ఆశీస్సులు తీసుకున్న తెలంగాణ నూతన డీజీపీ సీవీ ఆనంద్**

**గతంలో తన తల్లి తీవ్ర అనారోగ్యంతో బాధపడ్డారని వెల్లడి**

**కొడుకును డీజీపీగా చూడాలన్న కోరికే ఆమెను కాపాడిందని భావోద్వేగం**

**ప్రస్తుతం ఆమె కోలుకున్నారని, ఇద్దరం సంతోషంగా ఉన్నామని వెల్లడి**

తెలంగాణ నూతన డీజీపీగా బాధ్యతలు చేపట్టిన సీవీ ఆనంద్ తన తల్లిని ఉద్దేశించి భావోద్వేగభరిత వ్యాఖ్యలు చేశారు. ఇటీవల తన తల్లిని కలిసి ఆమె ఆశీస్సులు తీసుకున్న ఆయన, ఈ సందర్భంగా తన మనసులోని మాటలను పంచుకున్నారు. తన తల్లి గత నవంబర్ నుంచి జనవరి వరకు తీవ్ర అనారోగ్యంతో బాధపడ్డారని, ఆ సమయంలో ఆమె పరిస్థితి ఆందోళనకరంగా ఉండేదని గుర్తుచేసుకున్నారు. "ప్రస్తుతం అమ్మ ఆరోగ్యం మెరుగైంది, కానీ ఇంకా మంచానికే పరిమితమయ్యారు. తన కొడుకును ఈ రాష్ట్రానికి డీజీపీగా చూడాలన్న ఆమె బలమైన కోరికే, అనారోగ్యం నుంచి ఆమెను బయటపడేసిందని నేను బలంగా నమ్ముతున్నాను" అని సీవీ ఆనంద్ పేర్కొన్నారు. డీజీపీగా తన నియామకం గురించి తెలిసి తన తల్లి ఎంతో ఆనందపడ్డారని, ఆమె సంతోషం చూసి తానూ ఉప్పొంగిపోయానని వివరించారు. కొద్ది రోజుల క్రితమే సీనియర్ ఐపీఎస్ అధికారి సీవీ ఆనంద్, తెలంగాణ రాష్ట్ర పోలీస్ బాస్‌గా బాధ్యతలు స్వీకరించిన విషయం తెలిసిందే.

## భారత ప్రైవేట్ అంతరిక్ష రంగంలో నవశకం.. విజయవంతంగా నింగిలోకి 'మిషన్ దృష్టి'

ఆవిష్కృతమైంది. బెంగళూరు కేంద్రంగా పనిచేస్తున్న స్టార్టప్ 'గెలాక్సీఐ స్పేస్' అభివృద్ధి చేసిన 'మిషన్ దృష్టి' శాటిలైట్‌ను ఆదివారం విజయవంతంగా ప్రయోగించారు. స్పేస్‌ఎక్స్ ఫాల్కన్ 9 రాకెట్ ద్వారా ఈ ఉపగ్రహాన్ని నింగిలోకి పంపారు. దేశీయ ప్రైవేట్ అంతరిక్ష పర్యావరణ వ్యవస్థలో ఇది ఒక కీలక ముందడుగుగా నిపుణులు అభివర్ణిస్తున్నారు. సుమారు 190 కిలోల బరువున్న 'మిషన్ దృష్టి', ఇప్పటివరకు ఒక భారతీయ ప్రైవేట్ సంస్థ నిర్మించిన అతిపెద్ద ఉపగ్రహంగా రికార్డు సృష్టించింది. అంతేకాకుండా, ఇది ప్రపంచంలోనే మొట్టమొదటి 'ఆప్టోసార్' టెక్నాలజీ కలిగిన శాటిలైట్ కావడం విశేషం. ఈ విజయంతో గెలాక్సీఐ స్పేస్, అంతరిక్ష సాంకేతికతలో సరికొత్త హద్దులను చెరిపేస్తున్న స్టార్టప్‌ల సరసన నిలిచింది. ఈ చారిత్రక విజయంపై ప్రధానమంత్రి నరేంద్ర మోదీ హర్షం వ్యక్తం చేశారు. గెలాక్సీఐ వ్యవస్థాపకులు, యావత్ బృందానికి ఆయన అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ప్రధాని 'ఎక్స్'లో స్పందిస్తూ, "మన అంతరిక్ష ప్రయాణంలో గెలాక్సీఐ వారి మిషన్ దృష్టి ఒక ప్రధాన విజయాన్ని సూచిస్తుంది. ప్రపంచంలోనే తొలి ఆప్టోసార్ శాటిలైట్, భారతదేశంలో ప్రైవేటుగా నిర్మించిన అతిపెద్ద శాటిలైట్‌ను విజయవంతంగా ప్రయోగించడం మన యువత ఆవిష్కరణల పట్ల, దేశ నిర్మాణం పట్ల ఉన్న అభిరుచికి నిదర్శనం. గెలాక్సీఐ వ్యవస్థాపకులకు, మొత్తం బృందానికి నా హృదయపూర్వక అభినందనలు, శుభాకాంక్షలు" అని పేర్కొన్నారు.

## ఆదాయం పెంపే లక్ష్యంగా నేడు రాష్ట్ర కేబినెట్

రాష్ట్రవ్యాప్తంగా వ్యవసాయ, వ్యవసాయేతర భూములు, ఆస్తుల మార్కెట్ విలువలను పెంచే ప్రతిపాదనకు కేబినెట్ ఆమోదం తెలిపే అవకాశాలు ఉన్నాయని అధికార వర్గాలు పేర్కొంటున్నాయి. రిజిస్ట్రేషన్ల శాఖ ఇప్పటికే విలువల సవరణ ప్రక్రియను పూర్తి చేసిన నేపథ్యంలో, కేబినెట్ గ్రీన్‌సిగ్నల్ ఇస్తే ఈ నెలలోనే కొత్త ధరలు అమల్లోకి వచ్చే అవకాశం ఉంది. లేదంటే జూన్ 1 నుంచి అమలు చేసే అవకాశాలపై ప్రభుత్వం పరిశీలిస్తోంది. రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని గాడిలో పెట్టేందుకు రుణాల రీస్ట్రక్చరింగ్‌పై కేంద్రానికి పంపాల్సిన ప్రతిపాదనలపై కూడా సమావేశంలో చర్చ జరగనుంది. వివిధ శాఖల్లో జరుగుతున్న ఆదాయ లీకేజీలను అరికట్టేందుకు తీసుకోవాల్సిన చర్యలపై మంత్రివర్గం దృష్టి సారించనుంది. అదే సమయంలో ప్రభుత్వ ఉద్యోగులు, ముఖ్యంగా పదవీ విరమణ చేసిన సిబ్బందికి చెల్లించాల్సిన భారీ బకాయిల అంశం కూడా కేబినెట్‌లో ప్రాధాన్యం పొందనుంది. మొత్తం రూ.14 వేల కోట్ల మేర పెండింగ్‌లో ఉన్న బకాయిల్లో రిటైర్డ్ ఉద్యోగులకు సంబంధించిన రూ.8 వేల కోట్లను 100 రోజుల్లో చెల్లించే దిశగా కార్యాచరణ రూపొందించే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఇవే కాకుండా తుమ్మిడిహెట్టి బరాజ్ నిర్మాణం, సాగునీటి ప్రాజెక్టులు, ఇతర పరిపాలనా అంశాలపైనా మంత్రివర్గం కీలక నిర్ణయాలు తీసుకునే అవకాశముంది.

## ఐదు నిమిషాల్లో దోపిడీ.. కరీంనగర్‌లో కాల్పుల కలకలం

బంగారు గొలుసులు చూపించాలని కోరారు. కొద్ది సేపటికే మరో ముగ్గురు లోపలికి రావడంతో సిబ్బందికి అనుమానం వచ్చింది. ఇన్‌చార్జి నగలు చూపిస్తుండగానే దుండగులు ఒక్కసారిగా తుపాకులు బయటకు తీసి బెదిరింపులకు దిగారు. తెలుగు, హిందీ భాషల్లో అరుస్తూ సిబ్బందిని మోకాళ్లపై కూర్చోబెట్టి చేతులు కట్టేశారు. తలలకు తుపాకులు గురిపెట్టి షోరూమ్‌లోని బంగారం, ఆభరణాలు సంచుల్లో నింపుకున్నారు. ఈ సమయంలో షాపు ఇన్‌చార్జి ముస్తాక్‌తో పాటు సిబ్బంది మధుకర్, రాజేశ్, కమలాసన్ ధైర్యంగా ప్రతిఘటించారు. దీంతో దుండగులు కాల్పులు జరిపారు. ముస్తాక్ తలకు బుల్లెట్ తగలగా, మధుకర్‌కు పొట్ట భాగంలో తీవ్ర గాయం అయింది. మరో ఇద్దరికి భుజాల వద్ద తూటా గాయాలయ్యాయి. గాయపడిన వారిని వెంటనే ఆస్పత్రికి తరలించగా, ఇద్దరి పరిస్థితి విషమంగా ఉన్నట్లు వైద్యులు తెలిపారు. దోపిడీ అనంతరం దుండగులు అపాచీ, పల్సర్ బైక్‌లపై శాతవాహన యూనివర్సిటీ, మల్కాపూర్, చింతకుంట మార్గంగా సిరిసిల్ల వైపు పారిపోయారు. మొత్తం ఘటన కేవలం ఐదు నిమిషాల్లోనే ముగిసినట్లు పోలీసులు గుర్తించారు. సంఘటనా స్థలంలో నుంచి బుల్లెట్ షెల్స్, ఒక మేగజైన్‌ను స్వాధీనం చేసుకున్నారు. ఘటన జరిగిన ప్రాంతం కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కార్యాలయానికి అత్యంత సమీపంలో ఉండటంతో భద్రతాపరమైన అంశాలపై కూడా చర్చ జరుగుతోంది. సమాచారం అందుకున్న వెంటనే బండి సంజయ్, స్థానిక ప్రజాప్రతినిధులు ఘటనాస్థలికి చేరుకుని పరిస్థితిని సమీక్షించారు. సీసీ కెమెరా దృశ్యాల ఆధారంగా నిందితులను గుర్తించే పనిలో పోలీసులు నిమగ్నమయ్యారు. దుండగుల్లో ఒకరు మాత్రమే మాస్క్ ధరించగా, మిగతా నలుగురి ముఖాలు స్పష్టంగా రికార్డైనట్లు తెలిసింది. వీరు మహారాష్ట్రకు చెందిన పాత నేరస్తుల ముఠా సభ్యులని ప్రాథమికంగా అనుమానిస్తున్నారు. విదేశీ తుపాకులు వినియోగించడం, దాడి తీరు చూస్తుంటే ప్రత్యేక శిక్షణ పొందినవారై ఉండొచ్చన్న అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. రాష్ట్రవ్యాప్తంగా ప్రధాన రహదారులపై తనిఖీలు ముమ్మరం చేసిన పోలీసులు నిందితుల ఫొటోలను విడుదల చేశారు. వారి ఆచూకీ తెలిసిన వారు వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని కోరారు.

## తిరుమలలో పెరిగిన రద్దీ.. ఏటీజీహెచ్ వరకు క్యూలైన్లు

వారాంతం కావడంతో తిరుమల క్షేత్రం భక్తులతో కిటకిటలాడుతోంది. ఇవాళ ఆదివారం వైకుంఠం క్యూ కాంప్లెక్స్‌లోని అన్ని కంపార్ట్‌మెంట్లు నిండిపోయి, క్యూలైన్లు వెలుపల ఏటీజీహెచ్ వరకు విస్తరించాయి. టోకెన్లు లేని భక్తులకు సర్వదర్శనానికి సుమారు 16 గంటల సమయం పడుతోందని టీటీడీ అధికారులు తెలిపారు. తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) వెల్లడించిన వివరాల ప్రకారం, శనివారం (మే 2) ఒక్కరోజే 91,005 మంది భక్తులు శ్రీవారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా 36,257 మంది భక్తులు తలనీలాలు సమర్పించుకున్నారు. స్వామివారి హుండీ ఆదాయం రూ. 3.37 కోట్లుగా నమోదైంది. శుక్రవారంతో పోలిస్తే దర్శనానికి వచ్చిన భక్తుల సంఖ్య గణనీయంగా పెరిగింది. భక్తుల రద్దీ అనూహ్యంగా పెరగడంతో టీటీడీ అధికారులు క్యూలైన్ల నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారించారు. దర్శనానికి ఎక్కువ సమయం పడుతున్నందున, భక్తులు ఈ విషయాన్ని గమనించి తమ ప్రయాణాన్ని ప్లాన్ చేసుకోవాలని సూచిస్తున్నారు. ప్రస్తుతం తిరుమలలో భక్తుల రద్దీ కొనసాగుతోంది.

# మున్నూరుకాపు విద్యార్థి వసతి గృహంను ఎండోమెంట్ పరిధి నుంచి తొలగించాలి




## తెలంగాణ మున్నూరుకాపు సంఘం (పటేల్స్) రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ కొండా దేవయ్య పటేల్

హైదరాబాద్, మే 03: కాచిగూడ లోని మున్నూరుకాపు విద్యార్థి వసతి గృహంను ఎండోమెంట్ పరిధి నుంచి తొలగించి మున్నూరుకాపులకు అప్పగించే విధంగా తగు చర్యలు తీసుకోవాలని తెలంగాణ మున్నూరుకాపు సంఘం (పటేల్స్) రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ కొండా దేవయ్య పటేల్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు ఆదివారం మున్నూరుకాపు పటేల్స్ ప్రతినిధి బృందంతో ఆయన రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు (బీసీ సంక్షేమం, అభివృద్ధి) వి.హనుమంతరావును కలిసి వినతి పత్రం అందజేశారు. అనతంతరం వి. హనుమంతరావు ను శాలువాతో ఘనంగా సత్కరించి అభినందనలు తెలియజేశారు. మున్నూరుకాపు విద్యార్థి వసతి గృహం ఎండోమెంట్ పరిధిలో ఉండటంతో విద్యార్థుల సంక్షేమం, హాస్టల్ అభివృద్ధి పనులు నిలిచిపోతున్నాయని ఆయన ఆవేధన వ్యక్తం చేశారు. ఎండోమెంట్ పరిధి నుంచి తొలగించే వరకు దేవాదాయ శాఖ ఈఓ స్థానంలో ట్రస్ట్ బోర్డు ను ఏర్పాటు చేసి మున్నూరుకాపులకు అప్పగించాలని ఆయన కోరారు. ఈ విషయంలో మున్నూరుకాపు భీష్మపితామహులు వి.హనుమంతరావు చొరవ తీసుకోవాలని వారు విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షుడు ఆర్.వి.మహేందర్ కుమార్, వర్కింగ్ ప్రెసిడెంట్ బి. రాజారామ్, యువజన సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ టి.రాజ్ కుమార్ పటేల్, పి. పోచాలు శ్రావణ్, తదితరులు పాల్గొన్నారు.

## కౌన్సిలర్‌లకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేసిన మొహమ్మద్ నిజాముద్దీన్ బాబా



వాయిస్ టుడే న్యూస్ పటాన్ చెరు : ఇస్నాపూర్ మున్సిపాలిటీ కో–ఆప్షన్ సభ్యునిగా తనను ఎన్నుకున్నందుకు కౌన్సిలర్‌లకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేసిన మొహమ్మద్ నిజాముద్దీన్ బాబా. తనపై నమ్మకం ఉంచి ఈ బాధ్యతను అప్పగించిన BRS పార్టీకి, ఎమ్మెల్యే గుడెం మహిపాల్ రెడ్డికి, మాజీ జెడ్పిటిసి గడీల శ్రీకాంత్ గౌడ్ కి, చైర్ పర్సన్ సుమలత శ్రీకాంత్ కి, నాయకులకు ప్రతి ఒక్కరికి ఆయన ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, "నాపై ఉంచిన విశ్వాసాన్ని నిలబెట్టుకుంటూ ప్రజల సేవలో నిబద్ధతతో పనిచేస్తానని, ఇస్నాపూర్ మున్సిపాలిటీ అభివృద్ధి కోసం శక్తివంచన లేకుండా కృషి చేస్తానని, ప్రజల సమస్యలను సమీపంగా తెలుసుకుని, వాటి పరిష్కారానికి ప్రాధాన్యత ఇస్తానని" అని పేర్కొన్నారు. పట్టణంలో తాగునీరు, శుభ్రత, రోడ్లు, డ్రైనేజీ, వీధి దీపాలు వంటి మౌలిక సదుపాయాల మెరుగుదలపై ప్రత్యేక దృష్టి పెట్టనున్నట్లు తెలిపారు. అలాగే యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడం, మహిళల సాధికారత కోసం కార్యక్రమాలు చేపట్టడం తన ముఖ్య లక్ష్యాలని అన్నారు. మున్సిపల్ అధికారులు, ప్రజా ప్రతినిధులతో సమన్వయం చేసుకుంటూ పారదర్శకంగా సేవలు అందించడానికి కట్టుబడి ఉంటానని, ప్రతి ఒక్కరూ తనకు అందిస్తున్న ఆశీర్వాదాలు, మద్దతు తనకు ప్రేరణగా ఉంటాయని తెలిపారు.



## హైందవ సాంప్రదాయాలను కాపాడాలి - డా. పి. మోహన్రావు

నాచారం (వాయిస్ టుడే): ప్రకృతితో మమేకమైన హైందవ సాంప్రదాయాలను కాపాడాల్సిన బాద్యత మన అందరిపై ఉందనీ ఫోరం ఫర్ గుడ్ గవర్నెస్ మెంబర్. రిటైర్డు ప్రొఫెసర్ డా. పి. మోహన్రావు అన్నారు. ఈ మేరకు ఆదివారం తార్నాక హనుమాననగర్ లో 'హిందూ సమ్మేళనం' ఘనంగా నిర్వహించారు. దీనికి ముఖ్య అతిథిగా మోహన్రావు, విశిష్ట అతిథిగా రాష్ట్రీయ సాధు పరివార అధ్యక్షుడు శ్రీనివాసనంద స్వామీజీ మహారాజ్, ముఖ్య వక్తగా సికింద్రాబాద్ విభాగ్ సహ కార్యవాహ రాయంకుల బ్రహ్మయ్య చౌదరి, మహిళా వక్త జ్ఞాననిధి సేవా ట్రస్ట్ అధ్యక్షురాలు యమున తదితరులు హాజరై ప్రసంగించారు. సనాతన ధర్మ తేజస్సును ప్రతిబింబించేందుకు ఈ హిందూ సమ్మేళనాలు దోహదపడుతాయన్నారు. దేశం కోసం, ధర్మం కోసం, సంస్కారం కోసం హిందూ సమాజాన్ని చైతన్యవంతం చేస్తూ ఐఖ్యతకు పాటుపడాలనీ అన్నారు. మన దేశాన్ని విశ్వగురువుగా నిలపాలనే సంకల్పం తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో తార్నాక నాగార్జున కాలనీ, కిమిటీ కాలనీ, గోఖుల్నగర్, హనుమాన్నగర్, స్నేహపురి, భవాని నగర్, వీఎస్టీ, శ్రీనగర్, రాజీవ్నగర్ ప్రాంతాల ప్రజలు పాల్గొన్నారు.



## హబ్సిగూడలో హిందూ సమ్మేళన నిర్వహణ సమితి ఆధ్వర్యంలో హిందూ సమ్మేళనం

### డా. గరికపాటి నరసింహారావు ప్రవచనం



నాచారం (వాయిస్ టుడే):హిందూ సమ్మేళన నిర్వహణ సమితి ఆధ్వర్యంలో హిందూ సమ్మేళన కార్యక్రమాన్ని హబ్సిగూడ కాకతీయ నగర్ లోని మహంకాళి శ్రీరామ మందిరం ఆలయంలో ఘనంగా నిర్వహించారు. హిందూ సమ్మేళనంలో భాగంగా సాంస్కృతిక కార్యక్రమాలను ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ప్రముఖ ప్రవచనకర్త డా. గరికపాటి నరసింహారావు ముఖ్యఅతిథిగా హాజరై భక్తులను ఉద్దేశించి ప్రసంగించారు. అనంతరం రామాయణం మహాభారతంలోని నీతి వాక్యాలను భక్తులకు క్షుణ్ణంగా వివరించారు. హిందువులు ఐక్యమత్యంతో జీవించాలని, సంస్కృతి సంప్రదాయాలను, ఆచారాలను భవిష్యత్తు తరాలకు అందించే విధంగా కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమానికి హిందువులు పెద్ద సంఖ్యలో హాజరై గరికపాటి ప్రసంగాన్ని ఆసక్తిగా ఆలకించారు.



## వి. హనుమంతరావును ఘనంగా సత్కరించిన మున్నూరుకాపు నేతలు



హైదరాబాద్, మే 03: సీనియర్ కాంగ్రెస్ నాయకులు, మున్నూరు కాపుల ఆశాజ్యోతి వి. హనుమంతరావు రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు (బీసీ సంక్షేమం, అభివృద్ధి) గా నియమితులైన సందర్భంగా పలువురు మున్నూరుకాపు సంఘం నేతలు ఆదివారం ఆయన నివాసంలో కలిసి ఘనంగా సత్కరించి అభినందించారు. కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర మున్నూరు కాపు మహాసభ కార్యదర్శి చెలిమెల మహేష్ కుమార్, దూల్ పేట మున్నూరు కాపు సంఘం అధ్యక్షులు చెలిమెల ప్రదీప్ కుమార్, మున్నూరు కాపు సంఘం సీనియర్ నాయకులు, బిజెపి సీనియర్ నేత గోపిశెట్టి ప్రమోద్, సున్నం దేవీ మోహన్, పడాల వెంకటేశ్వరరావు తదితరులు హనుమంతరావును ఘనంగా సత్కరించి అభినందనలు తెలియజేశారు.



## గ్రేటర్ హైదరాబాద్ మున్నూరు కాపు యువ నాయకులకు పిలుపు

**– బీసీ భవన్‌లో కీలక సమావేశం**

**– తెలంగాణ రాష్ట్ర మున్నూరు కాపు పటేల్ సంఘం రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ కొండ దేవయ్య పటేల్**

హైదరాబాద్ : మే 3(వాయిస్ టుడే) గ్రేటర్ హైదరాబాద్ పరిధిలోని మున్నూరు కాపు కుల యువ నాయకుల ముఖ్య సమావేశం సోమవారం (4-05-2026) ఉదయం 10 గంటలకు కోటి లోని బీసీ భవన్‌లో నిర్వహించనున్నారు. త్వరలో జరగనున్న గ్రేటర్ హైదరాబాద్ కార్పొరేషన్ ఎన్నికల నేపథ్యంలో 300 డివిజన్లలో యూత్ కమిటీలు, మహిళా కమిటీలు ఏర్పాటు చేయడానికి ఈ సమావేశం వేదిక కానుంది. గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షులు ఆర్.వి. మహేందర్ కుమార్ పటేల్, స్టేట్ యూత్ ప్రెసిడెంట్ రాము మధుకర్ పటేల్, వర్కింగ్ ప్రెసిడెంట్ రాజుకుమార్ పటేల్, జనరల్ సెక్రటరీ దేశెట్టి శివ పటేల్, గ్రేటర్ యూత్ ప్రెసిడెంట్ ఎడ్ల విశాల్ పటేల్, జనరల్ సెక్రటరీ బాబీ పటేల్ నేతృత్వంలో సమావేశం నిర్వహించనున్నారు. తెలంగాణ రాష్ట్ర మున్నూరు కాపు పటేల్ సంఘం రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ కొండ దేవయ్య పటేల్ పిలుపుమేరకు గ్రేటర్ హైదరాబాద్‌కు చెందిన యువకులు భారీగా హాజరై సమావేశాన్ని విజయవంతం చేయాలని నిర్వాహకులు కోరారు.



## బీసీ సంఘం అభివృద్ధి సలహాదారుడిగా వి. హనుమంత రావు నియామకం

**– మహాసభ ఘన సత్కారం**

**– మున్నూరుకాపు మహాసభ అధ్యక్షులు పిల్లి శ్రీనివాస్**

హైదరాబాద్, మే 3(వాయిస్ టుడే)బీ మున్నూరు కాపు సమాజానికి చెందిన ప్రముఖ నాయకుడు, భీష్మపితామహుడిగా పేరొందిన వి. హనుమంత రావు ని రాష్ట్ర ప్రభుత్వ బీసీ సంఘం అభివృద్ధి సలహాదారుడిగా నియమించిన సందర్భంగా మహాసభ ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో మున్నూరుకాపు మహాసభ అధ్యక్షులు పిల్లి శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి గండు సతీష్ కుమార్, కార్యదర్శి చెల్మెల్లి మహేష్ కుమార్, పుస్తేమెట్టల కమిటీ కన్వీనర్ దండు నరేందర్, కార్యదర్శులు తోట శంకర్, గుండం రమేష్, బండారి శ్రీధర్, కార్యాలయ కార్యదర్శి ఆకుల రాకేష్, కార్యవర్గ సభ్యులు కొమ్మ దామోదర్, అమరం శ్యామ్, బైరిశెట్టి మహేందర్, కాసాల నర్సింగ్ రావు పాల్గొన్నారు. అలాగే ధూల్పేట సంఘం అధ్యక్షుడు చేమిల్లి ప్రదీప్, యువక మండలి అధ్యక్షుడు ప్రతాప్ వినీత్, ప్రధాన కార్యదర్శి దండు ఆనంద్, కోశాధికారి మర్పల్లి అవినాష్, మలం రమేష్, అంబర్‌పేట మాజీ కార్పొరేటర్ నారాయణ స్వామి తదితరులు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.



## నూతన దేవాలయాల నిర్మాణాలకు సంపూర్ణ సహకారం

**పటాన్చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి..**

**పటాన్చెరులో కన్యకా పరమేశ్వరి దేవాలయం నిర్మాణ పనులకు శంకుస్థాపన**

పటాన్చెరు : ప్రజలలో భక్తి భావం పెంపొందించడంలో భాగంగా నియోజకవర్గం వ్యాప్తంగా నూతన దేవాలయాల నిర్మాణాలకు సంపూర్ణ సహకారం అందిస్తున్నామని పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. జేపీ కాలనీ డివిజన్ పరిధిలోని పంచముఖి హనుమాన్ దేవాలయం ఎదురుగా నూతనంగా నిర్మించ తలపెట్టిన కన్యకా పరమేశ్వరి దేవాలయం నిర్మాణ పనులకు ఆదివారం ఉదయం ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుత పోటీ ప్రపంచంలో మానసిక ప్రశాంతత కోసం ప్రతి ఒక్కరూ భక్తి భావం పెంపొందించుకోవాలని విజ్ఞప్తి చేశారు. పటాన్చెరు నియోజకవర్గ వ్యాప్తంగా సొంత నిధులతో 220 కి పైగా దేవాలయాలు నిర్మించడం జరిగిందని గుర్తు చేశారు. రాబోయే రోజుల్లోనూ మరిన్ని దేవాలయాల నిర్మాణాలకు సంపూర్ణ సహకారం అందిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పటాన్చెరు మాజీ కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విజయ్ కుమార్, ఆర్య వైశ్య సంఘం ప్రతినిధులు, పాల్గొన్నారు.

వాయిస్
హైదరాబాద్
సోమవారం 4 మే 2026

# మున్నూరుకాపు టవర్స్‌కు భూమి పూజ





## - ఐక్యతతో హక్కుల సాధనకు ఎంపీ వద్దిరాజు, ఎమ్మెల్యే దానం పిలుపు

హైదరాబాద్ కోకాపేటలో మున్నూరుకాపు ఆత్మగౌరవ భవనమైన "మున్నూరుకాపు టవర్స్" నిర్మాణానికి ఆదివారం ఘనంగా భూమి పూజ జరిగింది. బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర, మాజీ మంత్రి, ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్ తదితర ప్రముఖులు కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడిన వారు, మున్నూరుకాపులు రాష్ట్ర జనాభాలో గణనీయమైన వర్గమని, గతంలో పట్వారీలుగా, పోలీస్ పటేల్స్, మాలి పటేల్స్‌గా సమాజానికి విశేష సేవలు అందించామని గుర్తుచేశారు. ఇప్పుడు నిర్మించబోయే ఆత్మగౌరవ భవనం సమాజ గౌరవాన్ని మరింత పెంచుతుందని పేర్కొన్నారు. రాజ్యాధికారంలో సముచిత వాటా, న్యాయమైన హక్కుల సాధన కోసం మున్నూరుకాపులంతా ఐక్యంగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఈ భవన నిర్మాణానికి దేశ, విదేశాలలో ఉన్న మున్నూరుకాపు, కాపు, బలిజ, తూర్పు కాపు, ఒంటరి కుల బంధువులు విరాళాలు అందించాలని విజ్ఞప్తి చేశారు. భూమి పూజ కార్యక్రమంలో పలువురు ప్రముఖులు భారీ విరాళాలు ప్రకటించారు. ఎంపీ వద్దిరాజు రవిచంద్ర, ఎమ్మెల్యే గంగుల కమలాకర్, గాలి అనిల్ కుమార్, తూడి ప్రవీణ్‌లు కోటి రూపాయల చొప్పున ప్రకటించగా, బిల్డర్ పోతురెడ్డి రమేష్ బాబు, ఆయన కుమారుడు సందీప్ 10 లక్షల రూపాయలు అందజేశారు. అలాగే పలువురు నాయకులు రూ.5 లక్షల చొప్పున విరాళాలు ప్రకటించారు. ఈ సందర్భంగా సంఘం రాష్ట్ర అధ్యక్షుడు సర్దార్ పుటం పురుషోత్తమరావు సహా అనేక మంది ప్రముఖులను శాలువాలతో సత్కరించారు. కార్యక్రమంలో "జై మున్నూరుకాపు", "కాపుల ఐక్యత వర్థిల్లాలి", "పటేల్స్ జిందాబాద్" నినాదాలు మార్మోగాయి.



## శాంతి భద్రతల పరిరక్షణ ప్రభుత్వ లక్ష్యం

హైదరాబాద్, మే 03: శాంతి భద్రతల పరిరక్షణ, నేరాల నియంత్రణే లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తుందని డీజీపీ సి.వి. ఆనంద్ ఐపీఎస్ అన్నారు. ఆదివారం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు వి. హనుమంతరావు నేతృత్వంలో కాంగ్రెస్ పార్టీ నేతలు, కార్యకర్తలు నూతనంగా డీజీపీగా బాధ్యతలు స్వీకరించిన సివి ఆనంద్ ను కలిసి అభినందనలు తెలియజేశారు. కార్యక్రమంలో ఆర్. లక్ష్మణ్ యాదవ్, పుల్ల నారాయణస్వామి, తోలుపునూరి కృష్ణ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.



## కష్టపడి పనిచేసే కార్యకర్తలకు పార్టీలో గుర్తింపు

హైదరాబాద్, మే 03: పార్టీలో కష్టపడి పనిచేసే కార్యకర్తలు తగిన గుర్తింపు ఎప్పటికి ఉంటుందని టిడిపి జాతీయ పొలిట్ బ్యూరో సభ్యుడు బక్కని నరసింహులు అన్నారు. పొలిట్ బ్యూరో సభ్యునిగా శనివారం బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా ఆర్టీసీ కార్మిక పరిషత్ ప్రధానకార్యదర్శి, జేఏసీ కో కన్వీనర్ బి. యాదగిరి ఆధ్వర్యంలో పార్టీ ప్రతినిధులు ఆయనను సత్కరించి అభినందించారు. కార్యక్రమంలో పార్టీ నేతలు ఎంకే బోస్, బి.యాదగిరి, ధనరాజ్, సుదర్శనం, ఇంద్రమోహన్, తదితరులు పాల్గొన్నారు.




## కోనేరు నాగరాజు కుటుంబాన్ని పరామర్శించిన ప్రభుత్వ విప్

యాదగిరిగుట్ట : ఇటీవల ఆత్మహత్య చేసుకున్న యాదగిరిగుట్ట పట్టణానికి చెందిన కోనేరు నాగరాజు కుటుంబాన్ని ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన కుటుంబ సభ్యులు ఎమ్మెల్యే పై పడి బోరున విలపించారు జరిగిన సంఘటన గురించి వారు వివరించారు కుటుంబ సభ్యులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి... కొండపైన దుకాణమే ఆధారంగా జీవనం సాగిస్తున్న కోనేరు నాగరాజు తల్లిదండ్రులను అరెస్టులను ఆ కుటుంబ సభ్యులను పోషించుకుంటున్నాడు ఇటీవల ఆయనకు ఒక వివాహ సంబంధం రాగా వారు మొదటగా ఖాయం చేసుకుందామని చెప్పారు ఆ తరువాత కొండపైన దుకాణాలు రద్దు అవుతున్నాయి అనే విషయాన్ని తెలుసుకొని కొండపైన దుకాణమే జీవనాధారంగా మీరు జీవిస్తున్నారు కదా కొండపైన దుకాణం రద్దు అయితే మీరు ఎలా బతుకుతారు మా అమ్మాయిని ఎలా పోషిస్తారు మేము ఆలోచించుకొని చెబుతాం అని వారు వెనకడుగు వేసినట్లు కుటుంబ సభ్యులు ఎమ్మెల్యేకు తెలిపారు దీంతో వివాహ సంబంధం రద్దు కావడంతో అటు కొండపైన దుకాణాలు రద్దవుతాయేమోనని ఆందోళనతో తీవ్రమైన మనస్థాపానికి డిప్రెషన్ కి లోనై ఇటీవల ఇంట్లో ఎవరికి చెప్పకుండా కోనేరు నాగరాజు బయటికి వెళ్లిపోయి ట్రైన్ కిందపడి ఆత్మహత్య చేసుకున్నారు అని కుటుంబ సభ్యులు బోరున వినిపిస్తూ ఎమ్మెల్యేకు తెలియజేశారు. ఈ సందర్భంగా వారిని ఓదార్చిన ఎమ్మెల్యే వారి కుటుంబానికి అండగా ఉంటామని ఆయన హామీ ఇచ్చారు అనంతరం అక్కడే ఉన్నా పలువురు కొండపైన వ్యాపారమే ఆధారంగా బతుకుతున్న వ్యాపారులు కొండపైన దుకాణాలు రద్దు అయితే తమ పరిస్థితి ఏమిటని తమ ఉపాధి దెబ్బతింటుందని ఆవేదన వ్యక్తం చేశారు దురుద్దేశంతో ఈ విధంగా కొండపైన దుకాణాలను రద్దు చేయాలని కుట్ర చేస్తున్న వారికి తగిన విధంగా బుద్ధి చెప్పాలని ఎమ్మెల్యేకు విన్నవించారు . దీనిపై తగిన చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే వారికి హామీ ఇచ్చారు. గతంలో మాదిరిగానే వ్యాపారులకు దుకాణాలు ఉండే విధంగా కృషి చేస్తామని ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య వారికి హామీ ఇచ్చారు తమది ప్రజా ప్రభుత్వం ప్రజా పాలన అని సామాన్య పేద మధ్యతరగతి ప్రజలకు అండగా ఉంటామని చిరు వ్యాపారులు ఉపాధి లేనివారికి కామా అన్ని విధాలుగా అండగా ఉంటామని ఎవరు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని ఎమ్మెల్యే వారికి భరోసాలు ఇచ్చారు. ఆ కుటుంబాన్ని పరామర్శించిన వారిలో మాజీ ధర్మకర్త పేలిమిల్లిశ్రీధర్ గౌడ్ గుండ్లపల్లి భరత్ గౌడ్ బిక్షపతి కలకుంట శేఖర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



## జాతీయ ప్రతిభా పురస్కారం 2026

దేశం నలుమూలల ఎందరికో సుపరిచితుడైన ప్రముఖ జాతీయ కవి, రచయిత, బహుభాషావేత్త డా. పెరుక రాజు అనువాద రంగంలో సాహిత్యానికి చేస్తున్న విశేష కృషికి ప్రతిష్ఠాత్మకమైన నవ భారత మరియు కళా సాంస్కృతిక జాతీయ ప్రతిభా అనువాద సాహితీ పురస్కారం -- 2026 కు ఎంపికయ్యారు. తెలుగు భాషతో పాటు సామాజిక చైతన్యంతో కూడిన శక్తివంతమైన కలంతో వివిధ భారతీయ భాషల్లో ఆయన అందిస్తున్న అసాధారణ సాహిత్య సేవలకు గుర్తింపుగా ఈ పురస్కారం ప్రదానం చేశారు. భాగ్యనగరంలో ని రవీంద్ర భారతి లో నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో ఆదివారము రోజు పెరుక రాజు ఈ అవార్డు ను అందజేశారు. భారతమాత గర్వించే తెలంగాణ ముద్దుబిడ్డ అయిన డా. పెరుక రాజు ప్రస్తుతం దేశ రక్షణ శాఖకు చెందిన భారత ఆర్మీలో జూనియర్ అధికారి హోదాలో విధులు నిర్వర్తిస్తున్నారు. జాతీయ కవిగా, రచయితగా, బహుభాషావేత్తగా ఆయన అనేక భారతీయ భాషల మధ్య భావాలను, సంస్కృతులను సమన్వయం చేస్తూ విశేష గుర్తింపు పొందారు. రాజు పలుకులు కవిత్వ ధోరణిలో అందరినీ ఆకర్షించాయి. సాహిత్యంతో పాటు సామాజిక సేవలోనూ డా. రాజు ముందంజలో ఉన్నారు. పేద మరియు అణగారిన వర్గాల అభ్యున్నతికి కృషి చేయాలనే లక్ష్యంతో ఆయన "మైగిఫ్ట్" అనే స్వచ్ఛంద సంస్థను స్థాపించి దేశ మంతట సేవలందిస్తున్నారు.

## నిర్దేశిత లక్ష్యాలతో అభివృద్ధి పనులు వేగవంతం

**1కోటి 63లక్షలతో అంతర్గత రోడ్లు,డ్రైనేజీ పనులకు శంకుస్థాపన**

**వచ్చే ఎన్నికల నాటికి అభివృద్ధిలో కాజీపేటకు నూతన రూపం**

**ప్రజా పాలన మెరుగుపరచడమే లక్ష్యం**

**గత పాలనలో కేవలం శంకుస్థాపనలకే పరిమితమై అభివృద్ధి**

**పశ్చిమనియోజకవర్గ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి**



కాజీపేట,వాయిస్ టుడే: వరంగల్ పశ్చిమ నియోజకవర్గంలో అభివృద్ధే ప్రధాన అజెండాగా ముందుకు సాగుతున్నామని శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి తెలిపారు. ఆదివారం కాజీపేట 63వ డివిజన్ పరిధిలో సుమారు 1కోటి 63 లక్షల రూపాయల వ్యయంతో చేపట్టిన అంతర్గత రోడ్లు మరియు డ్రైనేజీ నిర్మాణ పనులకు స్థానిక కార్పొరేటర్ విజయ శ్రీ రజాలీ తో కలిసి ఎమ్మెల్యే నాయిని శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రతి కాలనీలో మౌలిక వసతుల కల్పనకు నిర్దేశిత లక్ష్యాలను ఏర్పరచి నిర్ణీత గడువులోగా పనులు పూర్తి చేసే దిశగా చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. సంబంధిత కాంట్రాక్టర్లు పనులను ఆలస్యం చేయకుండా సమయానికి పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని ఆదేశించారు. అధికారులకు నాణ్యత ప్రమాణాలు కచ్చితంగా పాటించాలని సూచించారు. గడిచిన రెండున్నర సంవత్సరాల కాలంలో ప్రతి డివిజన్‌లో గతంలో ఎన్నడూ జరగని విధంగా అభివృద్ధి మరియు సంక్షేమ కార్యక్రమాలు అమలు చేశామని ఎమ్మెల్యే పేర్కొన్నారు. వరంగల్ పశ్చిమ నియోజకవర్గ అభివృద్ధిని ప్రధాన లక్ష్యంగా తీసుకుని ప్రభుత్వం ముందుకు సాగుతోందన్నారు. గత పాలనలో కేవలం శంకుస్థాపనలకే పరిమితమై అభివృద్ధి పనులు నిలిచిపోయాయని విమర్శించారు. ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం,ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో అభివృద్ధికి అవసరమైన నిధులు కేటాయిస్తున్నప్పటికీ ప్రజల సహకారం కూడా అవసరమని అన్నారు. అభివృద్ధి పనుల్లో ఎక్కడైనా లోపాలు లేదా అన్యాయం జరిగితే వెంటనే పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.





# ఉప్పల్ ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో ఘనంగా ప్రపంచ పత్రికా స్వేచ్ఛ దినోత్సవం

## జర్నలిస్టులకు ఘన సన్మానం

ఉప్పల్, మే 03: ఉప్పల్ ప్రెస్ క్లబ్ ( ప్రింట్అండ్ ఎలక్ట్రానిక్ ) ఆధ్వర్యంలో ఆదివారం ప్రపంచ పత్రికా స్వేచ్ఛ దినోత్సవం ఘనంగా జరిగింది. చిలుకానగర్‌లోని నోవా బ్లాంకెట్ హాల్‌లో ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు వడ్డెపల్లి కిషోర్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా బీఆర్ఎస్ రాష్ట్ర మాజీ కార్యదర్శి, మలిదశ తెలంగాణ ఉద్యమకారుడు, ఉప్పల్ నియోజకవర్గ బీసీ జేఏసీ నాయకులు నేర్ధం భాస్కర్‌గౌడ్, చిల్కానగర్ సీనియర్ బిఆర్ఎస్ నాయకులు జల్లి మోహన్ లు విచ్చేశారు. ఈ సందర్భంగా స్థానికంగా జర్నలిస్టులను ఘనంగా సన్మానించి మెమొంటో డైరీ లను అందజేసి ప్రపంచ పత్రికా స్వేచ్ఛ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన బీఆర్ఎస్ నాయకులు నేర్ధం భాస్కర్‌గౌడ్, జల్లి మోహన్ లు మాట్లాడుతూ, ప్రజాస్వామ్య వ్యవస్థలో మీడియా పాత్ర అత్యంత కీలకమని పేర్కొన్నారు. నిజాలను వెలికితీసి ప్రజలకు చేరవేయడంలో జర్నలిస్టులు నిరంతరం కృషి చేస్తున్నారని, వారి సేవలు సమాజానికి ఎంతో విలువైనవని అభినందించారు. ప్రపంచ పత్రికా స్వేచ్ఛ దినోత్సవం సందర్భంగా మీడియా స్వేచ్ఛను కాపాడాల్సిన అవసరాన్ని గుర్తు చేశారు.ఈ సందర్భంగా పలు రంగాల్లో విశేష కృషి చేసిన జర్నలిస్టులకు శాలువాలతో ఘనంగా సత్కరించారు. మెమంటోలను, డైరీలను అందచేశారు. కొంతమంది సీనియర్ పాత్రికేయులు తమ అనుభవాలను పంచుకుంటూ, యువ జర్నలిస్టులు నిజాయితీతో, బాధ్యతతో పనిచేయాలని సూచించారు. కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి ఆనంద నర్సింహారెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ లు పయ్యావుల సంతోష్, కీర్తి సంతోష్ రాజ్, జీఎస్ నాగరాజు లతో పాటు క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

# 10 దుకాణాలకే టెండర్ నిర్వహిస్తే ఆ 10 దుకాణాలు ఇతర ప్రాంతాలకు చెందిన ధనవంతులు కార్పొరేట్ వ్యాపారుల చేతుల్లోకి వెళ్లిపోతాయి

## యాదగిరిగుట్ట కొండపైన శ్రీ లక్ష్మీనరసింహస్వామి వర్తక సంఘం



వాయిస్ టుడే/యాదగిరిగుట్ట : కొండపైన దుకాణాలు నడుపుకునే వారంతా పేద మధ్యతరగతి కుటుంబాలే.. వారికి ఈ దుకాణాలే జీవనాధారం... దుకాణం నడిస్తేనే వారి కుటుంబం గడుస్తుంది. టెండర్ నిర్వహిస్తే ప్రస్తుతం ఉన్న పది దుకాణాలకు నిర్వహిస్తారా 114 దుకాణాలకు నిర్వహిస్తారా అని ప్రశ్నిస్తున్న దుకాణదారులు. ప్రస్తుతమున్న 10 దుకాణాలపై 114 కుటుంబాలతో పాటు ప్రత్యక్షంగా పరోక్షంగా 500 కుటుంబాలు ఆధారపడి జీవిస్తున్నాయి అంటున్న వ్యాపారులు. టెండర్ నిర్వహిస్తే పది దుకాణాలకే నిర్వహించాల్సి ఉంటుందని అలా అయితే ఆ పది దుకాణాలు డబ్బున్న వారు , కార్పొరేట్ వ్యక్తుల చేతికే వెళ్లిపోవా ? ..డబ్బున్న వారి చేతికి పది దుకాణాలు వెళ్లిపోతే... దుకాణాలపైనే ఆధారపడి బతుకుతున్న వారి పరిస్థితి ఏమిటి ? అంటున్న వ్యాపారులు... గతంలో లాగానే కొంత మొత్తంలో అద్దె పెంచి రెన్యువల్ చేయాలని కోరుతున్న దేవస్థానం వ్యాపారులు యాదగిరిగుట్ట దేవస్థానం కొండపైన పూర్వం అరణ్యం లాగా ఉన్న సమయంలో, రవాణా సదుపాయం లేకున్నా భక్తుల కోసం కాలినడక మెట్ల మార్గం ద్వారా టెంట్ హౌస్ సామాగ్రి , పూజా ద్రవ్యములు , పాలు , పెరుగు, ఆహార పదార్థాలు లాంటి అనేక వస్తు సామాగ్రిని , సదుపాయాలను భక్తులకు అందిస్తూ స్వామివారిని నమ్ముకొని జీవిస్తున్న పేద మధ్య తరగతి కుటుంబాలు పెద్ద ఎత్తున ఉన్నాయి. కొండపైన దుకాణాల ద్వారా ప్రత్యక్షంగా పరోక్షంగా ఉపాధి పొందుతున్న సుమారు 500 మందికి పైగా పేద మధ్యతరగతి కుటుంబాలను రోడ్డున పడేసే విధంగా కొందరు వ్యవహరిస్తున్నారని పలువురు కొండపైన దేవస్థానం వ్యాపారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు . ప్రతి సంవత్సరం 33 నుండి 50% పెంచి రెన్యువల్ చేసే విధానం రాష్ట్రంలోని అనేక దేవాలయాలలో ఉందని, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో కూడా ఇదే తరహాలో కొనసాగిందని వారు అన్నారు. దేవాదాయ శాఖ హిందూ రిలీజియన్ యాక్ట్ 30/87 నిబంధన ప్రకారమే ఈ రెన్యువల్ ప్రక్రియ జరుగుతుందని యాదగిరిగుట్ట దేవస్థానంలో దుకాణాల రెన్యువల్ అనేది కొత్తగా వచ్చింది ఏం కాదని పలువురు వ్యాపారులు చెబుతున్నారు. కొంతమంది తరచుగా పదేపదే కొండపైన దుకాణాలను టెండర్ నిర్వహించాలని అనడం ఎంతవరకు సమంజసం అని వారు అన్నారు. 114 దుకాణాలకు గాను కొండపైన ప్రస్తుతం పది దుకాణాలే ఉన్నాయని అన్నారు. ఈ పది దుకాణాలపై 114 మంది దుకాణాల యజమానులతో పాటు పరోక్షంగా అందులో పని చేసేవారు కలిపి మొత్తం 500 మంది ప్రత్యక్షంగా పరోక్షంగా ఉపాధి పొందుతున్నారని అన్నారు. ఒకవేళ టెండర్ నిర్వహిస్తే పది దుకాణాలకే నిర్వహిస్తారా ? లేక 114 దుకాణాలకు నిర్వహిస్తారా ? అనేది ఫిర్యాదు చేస్తున్నవారు స్పష్టం చేయాలి అని కోరారు. 10 దుకాణాలకే టెండర్ నిర్వహిస్తే ఆ 10 దుకాణాలు ఇతర ప్రాంతాలకు చెందిన ధనవంతులు కార్పొరేట్ వ్యాపారుల చేతుల్లోకి వెళ్లిపోతాయని అన్నారు. ఇదే జరిగితే ప్రస్తుతం ఈ దుకాణాలపై ప్రత్యక్షంగా పరోక్షంగా ఆధారపడి జీవిస్తున్న సుమారు 500 ల పేద మధ్యతరగతి కుటుంబాలు జీవనోపాధి కోల్పోయి రోడ్డున పడతారని పలువురు వ్యాపారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఒకవేళ దేవస్థానం దుకాణాలకు టెండర్లు నిర్వహిస్తే నిరుద్యోగులు ఐదు నుంచి పదిలక్షల రూపాయల డిపాజిట్ కట్టి కోట్ల రూపాయల అద్దెను చెల్లించ గలుగుతారా ? అంత స్తోమత వారికి ఉంటుందా అనేది ఆలోచించాలని వారు అంటున్నారు. దుకాణాలకు టెండర్ నిర్వహించడం అంటేనే ఏ ప్రాంతం వారైనా పాల్గొనవచ్చు అనేది దాని ఉద్దేశం అంటే ఆ దుకాణాలకు స్థానికులు కాకుండా ఇతర ప్రాంతాలకు చెందిన ధనవంతులు కార్పొరేట్ వ్యక్తులు టెండర్లు పాల్గొంటారు. దీనివల్ల ధనవంతులు కార్పొరేట్ వ్యక్తులైన ఇతర ప్రాంతాల వారికే ఆ దుకాణాలు దక్కుతాయి తప్ప స్థానికులకు ఆ దుకాణాలు దక్కవు అనేది స్పష్టం అవుతుందని పలువురు చెబుతున్నారు. అటువంటప్పుడు టెండర్ వేయడం వల్ల స్థానికులు నిరుద్యోగులకు లాభం ఎలా జరుగుతుంది ? టెండర్ నిర్వహించడం వల్ల ఇతర ప్రాంతాలకు చెందిన ధనవంతులు కార్పొరేట్ వ్యక్తులకే లాభం చేకూర్చినట్లు అవుతుంది కదా అని వారు అంటున్నారు. పేదలు నిరుద్యోగులు లక్షల కొద్ది డిపాజిట్లు కట్టి లక్షలాది రూపాయల అద్దెను చెల్లించలేరని గుర్తుంచుకోవాలని వ్యాపారులు గుర్తు చేస్తున్నారు. టెండర్ వేస్తే బయట వ్యక్తుల చేతిలోకి దుకాణాలు వెళ్లిపోయి వారి కింద స్థానికులు కూలీలుగా పని చేయాల్సి వస్తుందని అంటున్నారు . కొండపైకి ఆర్టీసీ బస్సులను ఉచితంగా నడపడం వల్ల దేవస్థానానికి ప్రతినెల సుమారు రెండు కోట్ల రూపాయల చొప్పున సంవత్సరానికి 24 కోట్ల రూపాయల భారం పడుతుందని అన్నారు. యాదగిరిగుట్ట దేవస్థానం కొండపైకి వచ్చే బస్సులలో మహిళలకు కూడా టికెట్ రుసుమును చెల్లిస్తుంది ఇది న్యాయమా ? దీనివల్ల దేవస్థానానికి భారం కాదా ? దేవాదాయ శాఖ కు సంబంధం లేని స్వర్ణ గిరి దేవాలయం వరకు ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఫ్రీ ఇస్తూ పురుషులకు టికెట్ తీసుకుంటున్నారు. కొండపైకి వెళ్లే బస్సులలో కూడా మహిళలకు ఫ్రీగా ఇచ్చినా పురుషుల నుండి టికెట్ వసూలు చేయాలి కానీ ఎందుకు చేయడం లేదు దీనివల్ల దేవస్థానానికి నష్టమే కదా... కొండపైన దుకాణాల వల్ల దేవస్థానానికి లాభమే కానీ ఏనాడు నష్టం జరగలేదు . ఈ విషయాన్ని దుకాణాలు టెండర్ వేయాలని పదేపదే విమర్శిస్తున్న వారు గుర్తుంచుకోవాలి. అనాదిగా ఎంతో కాలం నుండి కొండపైన దుకాణాలను కష్టపడి నిర్వహిస్తున్న వారు స్థానికులైన పేదలు మధ్య తరగతి వారు నిరుద్యోగులే ఉన్నారు. వారంతా స్థానికులే అన్న విషయాన్ని ప్రతి ఒక్కరూ గుర్తుంచుకోవాలని వారు అంటున్నారు. దుకాణాలు టెండర్ వేయడం వల్ల స్థానికులకు కాకుండా బయటి వాళ్లకు కార్పొరేటు శక్తులకు దుకాణాలు వెళ్లిపోతాయి. ఇప్పటికే కొండపైన అనేక టెండర్లు కాంట్రాక్టర్లు బయట వారే ఉన్నారు. టెండర్ లైసెన్సు హక్కు పొంది అధిక వేలంపాట పాడినవారు లాభాలు ఉన్న సమయంలో వ్యాపారం నిర్వహించుకొని , నష్టాలు వచ్చే సమయాల్లో దేవస్థానం పై వదిలేస్తున్నారు . ఇలాంటివి అనేకం జరుగుతున్నాయి. ఇలా చేసే టెండర్ దారులను , ఆ కాంట్రాక్టర్లను పై ఏమీ మాట్లాడకుండా కేవలం స్థానికులే నిర్వహించుకుంటున్న దుకాణాలపైనే విమర్శలు చేయడం కక్ష సాధింపు చర్యలే అవుతుంది అని పలువురు వ్యాపారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. స్థానికులు దుకాణాలు నడుపుకోకూడదా ? స్థానికులు, నిరుద్యోగులు ఉపాధి పొందకూడదా ? అనేది వారు స్పష్టం చేయాలి అని అంటున్నారు. కేవలం 10 దుకాణాలకే టెండర్ నిర్వహించడం వల్ల అవి ఏమాత్రం స్థానికులకు రావు. బాగా డబ్బున్న బయట వారికే వస్తాయన్న విషయాన్ని గుర్తుంచుకోవాలి. ప్రస్తుతమును దుకాణాలను రద్దుచేసి టెండర్ వేస్తే 114 దుకాణదారులతో పాటు ప్రత్యక్షంగా పరోక్షంగా 500 మంది ఉపాధి కోల్పోయి వీధిన పడితే ఎవరు బాధ్యత వహిస్తారు అని ప్రస్తుతం ఉన్న దుకాణదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వారికి నష్టం జరిగితే ప్రస్తుతం టెండర్ నిర్వహించాలని కోరుతున్న వారే బాధ్యత వహించాల్సి ఉంటుందని దుకాణదారులు అంటున్నారు. కొండపైన సంచార వ్యాపారం చేసుకునే వారు ముఖ్యంగా అరిసెలు అమ్ముకునే వారు, స్వామివారి నామాలు పెట్టేవారు ఇతర సంచార వ్యాపారులు టెండర్ వల్ల తీవ్రంగా నష్టపోతారని వారు అంటున్నారు . సంచార వ్యాపారులు వ్యాపారం చేసుకోలేరని వారి జీవనోపాధి కూడా దెబ్బతింటుందని చెబుతున్నారు. అదేవిధంగా కొండపైన పుస్తకాలు విక్రయించుకునేందుకు అదేవిధంగా హ్యాండీక్రాఫ్ట్స్ , చేనేత జౌళి శాఖ , హరే రామ హరే కృష్ణ సంస్థకు సంబంధించిన షోరూములు మరి కొంతమంది ఏండ్ల తరబడి లీజుకు తీసుకున్న వారిని ఎవరు ఏమీ అనడం లేదని వారు అంటున్నారు. పార్కింగ్ తలనీలాలను సేకరించుకునే కాంట్రాక్టు ఇలా పలు కాంట్రాక్టులు బయట వారు నిర్వహిస్తున్నారని వారు చెబుతున్నారు. గోదాముకు సరుకులు సరఫరా చేసే టెండర్లు గత 25 , 30 సంవత్సరాల నుండి ఒకే కంపెనీవారు దక్కించుకుంటున్నారు వారికి అనుకూలంగా కఠినతరమైన నిబంధనలు మార్చి ఇతరులు ఆ టెండర్లు దక్కించుకోకుండా ఎప్పటికీ వారికే దక్కేలా చేస్తున్నారని సమాచారం ఉంది మరి 25 , 30 సంవత్సరాలుగా ఈ టెండర్లు ఒకే కంపెనీ నిర్వహిస్తున్నప్పుడు స్థానికులమైన మాకు కొండపైన వ్యాపారాలు నడుపుకొని జీవించే హక్కు లేదా ? .... మొదటగా స్వామి వారు స్థానికులకే దేవుడు ఆ తర్వాతే బయటి వ్యక్తులకు స్థానికులకు ఉపాధి కల్పించకుండా బయటి వారికి టెండర్లన్నీ అప్పజెప్పితే ఎంతవరకు న్యాయం ?... చిలుకూరు దేవస్థానంలో స్థానికులకే దుకాణాలు ఇస్తుంటారు ఇది ముమ్మాటికి వాస్తవం... ఇప్పటికే చెప్పుల స్టాండు సెల్ఫోన్లు భద్రపరిచే కౌంటర్, దీపారాధన, పట్టు వస్త్రాలు విక్రయించే తదితర వ్యాపారాలు టెండర్ల ద్వారానే నిర్వహిస్తున్నారని తెలిపారు. అరిసెలు పండ్లు అమ్ముకునే సంచార వ్యాపారులు భక్తులకు నామాలు పెట్టేవారు చిలక జోస్యం కంప్యూటర్ దృశ్యం చేతి కి సంచార వ్యాపారులు నామమాత్రపు రుసుమును దేవస్థానానికి చెల్లిస్తూ సంవత్సరాల తరబడి కొనసాగుతున్నారు. వారికి కూడా టెండర్లు నిర్వహిస్తారా ? ... వీటన్నింటినీ వదిలిపెట్టి ఒక్క వ్యాపారులనే పదేపదే కొందరు ఎందుకు టార్గెట్ చేస్తున్నారని వారు ప్రశ్నించారు ? . దేవస్థానం ఆదాయం పెరగడానికి అనేక మార్గాలు ఉన్నాయని ముందుగా భక్తుల సౌకర్యాలను కొండపైన పెంచాలని అన్నారు. కొండపైన వసతి గదులు పెద్ద ఎత్తున నిర్మించి టాయిలెట్స్ సౌకర్యం తగిన విధంగా ఏర్పాటు చేస్తే కొండపైన పెద్ద ఎత్తున భక్తులు బస చేసే అవకాశం ఏర్పడుతుందని తద్వారా దేవస్థానానికి ఆదాయం పెరుగుతుందని దీంతో పాటుగా కాంట్రాక్టులు పొందిన వారికి కొండపైన వ్యాపారులకు సరైన వ్యాపారం జరిగి మేలు జరుగుతుందని అన్నారు . కొండపైన భక్తులకు వసతి సౌకర్యాలు పెంచే విషయంపై దృష్టి పెట్టాల్సి ఉంటుందని అన్నారు. ఇప్పటివరకు కొండపైన వ్యాపారులు అద్దెను ఎగ్గొట్టిన సందర్భాలు లేవని డిఫాల్టర్లుగా మారిన సందర్భాలు లేవని వ్యాపారులు తెలిపారు. అద్దెన సక్రమంగా చెల్లిస్తూ ప్రతిసారి 30 నుంచి 50 శాతం మధ్య అద్దె పెంపుదలతో రెన్యువల్ చేయించుకుంటూ దేవస్థానానికి వ్యాపారులు ఆదాయం సమకూరుస్తున్నారని వారు అన్నారు. ఇప్పటికైనా వాస్తవాలు గ్రహించి కొండపైన దుకాణాలపైనే ఆధారపడి జీవిస్తున్న పేద మధ్యతరగతి వ్యాపారుల పొట్ట కొట్టే పనులు చేయకూడదని యాదగిరిగుట్ట కొండపైన శ్రీ లక్ష్మీనరసింహ స్వామి వర్తక సంఘం వ్యాపారులం కోరుతున్నాం.





# హిందువుల ఐక్యతే శాశ్వత పరిష్కారం

**: సద్గురు మహదేవ్ స్వామీజీ పిలుపు**

**సంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి**

**హిందూ ధర్మ పరిరక్షణ సమితి -- పోచమ్మకుంట బస్తి ఆధ్వర్యంలో ఘనంగా హిందూ ధర్మ సమ్మేళనం**

హనుమకొండ, మే 3: దేశంలో హిందువులు ఎదుర్కొంటున్న సామాజిక, సాంస్కృతిక సమస్యలకు సంఘటిత హిందూ సమాజంతోనే శాశ్వత పరిష్కారం సాధ్యమని ఆధ్యాత్మికవేత్త సద్గురు మహదేవ్ స్వామీజీ అన్నారు. శనివారం సాయంత్రం హనుమకొండ హనుమాన్ నగర్‌లోని దాసాంజనేయ స్వామి ఆలయ మైదానంలో సాయంత్రం ఆత్మకూర్ దేవేంద్ర చారి అధ్యక్షతన నిర్వహించిన హిందూ ధర్మ సమ్మేళనం అంగరంగ వైభవంగా జరిగింది. హిందూ ధర్మ పరిరక్షణ సమితి -- పోచమ్మకుంట బస్తి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమం భక్తి, భవ్యతల సమ్మేళనంగా నిలిచింది. ముఖ్య అతిథిగా విచ్చేసిన సద్గురు మహదేవ్ స్వామీజీకి కమిటీ సభ్యులు, జాగృతి మహిళలు కోలాటాల మధ్య, కరతాళ ధ్వనులతో ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా సద్గురు మహదేవ్ స్వామీజీ మాట్లాడుతూ.. హిందువుల ఐక్యతే భవిష్యత్తుకు బలమని స్పష్టం చేస్తూ, సనాతన ధర్మ విలువలను ప్రతి ఇంటికీ తీసుకెళ్లాల్సిన అవసరాన్ని ప్రాముఖ్యంగా ఉద్ఘాటించారు. మహిళల పాత్ర, కుటుంబ బాంధవ్యాల పరిరక్షణ, ధర్మ సంరక్షణలో సమాజం తీసుకోవాల్సిన బాధ్యతలపై ప్రేరణాత్మకంగా మాట్లాడారు. సమాజంలో సానుకూల మార్పు తీసుకురావాలంటే ఐక్యతే ప్రధాన మార్గమని హితవు పలికారు.దేశంలో హిందువులు ఎదుర్కొంటున్న అనేక సమస్యలకు పరిష్కారం సంఘటిత హిందూ సమాజ ద్వారానే సాధ్యమవుతుందని పేర్కొన్నారు. హిందూ ధర్మం, భారతదేశం విడదీయరాని తత్వాలని, ఒకటి ఆత్మ అయితే మరొకటి దేహమని అన్నారు. హిందూ ధర్మం గొప్పతనం “కలిసి బ్రతకడం -- బ్రతకనివ్వడం” అనే విలువలలో ప్రతిఫలిస్తుందని చెప్పారు. ఇతర మతాలను కూడా ఆదరించి, ఆశ్రయం ఇచ్చిన విశాల హృదయం హిందూ ధర్మానిదేనని పేర్కొన్నారు. అయితే కాలక్రమేణా ఆశ్రయం పొందిన వారే ఆక్రమణ ధోరణితో హిందువులపై దాడులు, మత మార్పిడులు చేపడుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ఇలాంటి పరిస్థితులను ఎదుర్కోవాలంటే హిందువులంతా ఐక్యంగా ముందుకు రావాలని పిలుపునిచ్చారు. అదే విధంగా ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, వరంగల్ విభాగ సంపర్క్ ప్రముక్ జూలపెల్లి కరుణాకర్ రావు, రాష్ట్ర సేవిక సమితి జిల్లా నాయకురాలు వాంకుడోత్ జ్యోతి తమ సందేశంలో ప్రపంచంలోనే అత్యున్నత కుటుంబ వ్యవస్థ, వైవాహిక సంప్రదాయాలు భారతదేశానికి ఉన్నప్పటికీ ప్రస్తుతం కుటుంబ విలువలు సవాళ్లను ఎదుర్కొంటున్నాయని పేర్కొన్నారు. ఈ సమస్యల పరిష్కారానికి సంఘటిత హిందూ సమాజం కృషి చేయాల్సిన అవసరం ఉందని ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో నిర్వహించిన సాంస్కృతిక ప్రదర్శనలు, ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు సత్కారాలు ప్రేక్షకులను ఆకట్టుకున్నాయి. అనంతరం వేలాదిగా తరలివంచిన భక్తులకు అన్నదానం కార్యక్రమం నిర్వహించారు.



## ఆర్టీసీ ఎస్సీ ఎస్టీ ఉద్యోగుల సంఘం నూతన కార్యవర్గం

తొర్రూరు, మే 3 వాయిస్ టుడే : తెలంగాణ రాష్ట్ర ఆర్టీసీ ఎస్సీ ఎస్టీ ఉద్యోగుల సంఘం తొర్రూరు డిపో శాఖ నూతన కార్యవర్గాన్ని ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. తొర్రూర్ డివిజన్ కేంద్రంలోని రోడ్లు భవనాలశాఖ విశ్రాంతిభవనంలో ఆదివారం జరిగిన ఆర్టీసీ ఎస్సీ ఎస్టీ ఉద్యోగుల సంఘం సమావేశంలో తొర్రూర్ డిపో నూతన కార్యవర్గాన్ని వరంగల్ రీజియన్ అధ్యక్షుడు గూడెల్లి దేవేందర్ ఆధ్వర్యంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. టీ జి ఎస్ ఆర్ టి సి ఎస్సీ ఎస్టీ ఉద్యోగుల సంఘం తొర్రూరు డిపో శాఖ నూతన కార్యవర్గానికి అధ్యక్షునిగా ధర్మారపు దర్గయ్య, వర్కింగ్ ప్రెసిడెంట్ గా బి నరసింహ, ఉపాధ్యక్షులుగా ఎస్ పద్మ, బి మమత, డి ప్రశాంత్, ప్రధాన కార్యదర్శిగా ఎం రమణ, సహాయ కార్యదర్శులుగా ఎం సురేష్ , జె భానుప్రసాద్, ఎ మల్లయ్య, కోశాధికారిగా ఐ కిరణ్, చైర్మన్లుగా జి యాకయ్య, సిహెచ్ వెంకన్న, ప్రచార కార్యదర్శులుగా జి నర్సయ్య, పి కిరణ్ ,జి రేవంత్, ముఖ్య సలహాదారులుగా సంజీవ , టీ,రవీందర్, జె రమేష్, జె యాదగిరి, పి నర్సయ్య, సహాయ కార్యదర్శిలుగా జి శ్రీనివాస్, సి హెచ్ ఆర్ చందర్, గ్యారేజీ కార్యదర్శులుగా జె కిరణ్ , సుమన్ తదితరులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.



## జిల్లాలో ప్రశాంతంగా నీట్-2026 పరీక్షల నిర్వహణ

**జిల్లావ్యాప్తంగా 4,165 మంది హాజరు**

**పోలీస్,వివిధ శాఖల అధికారులకు కలెక్టర్ కృతజ్ఞతలు**

హనుమకొండ,వాయిస్ టుడే: జిల్లాలో ఆదివారం నిర్వహించిన నీట్ (చీజుజు) ప్రవేశ పరీక్షలు ప్రశాంతంగా ఎలాంటి అంతరాయం లేకుండా విజయవంతంగా పూర్తయ్యాయి. జిల్లా వ్యాప్తంగా కాజీపేట నిట్ కళాశాలతో పాటు మొత్తం 8 పరీక్షా కేంద్రాల్లో పరీక్షలు నిర్వహించారు. 4,260 మంది అభ్యర్థులకు గాను 4,165 మంది హాజరయ్యారు. 95 మంది అభ్యర్థులు గైర్హాజరయ్యారు. మొత్తం హాజరు శాతం 97.76గా నమోదైనట్లు సమాచారం. పరీక్షల నిర్వహణకు సంబంధించి అన్ని ఏర్పాట్లు ముందస్తుగా చేపట్టి అభ్యర్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకున్నారు. అన్ని శాఖల సమన్వయంతో ప్రక్రియను ఎలాంటి లోటుపాట్లు లేకుండా సాఫీగా పూర్తి కావడం జరిగింది. ఈ ప్రక్రియ విజయవంతానికి కృషి చేసిన అధికారులు,పోలీస్ సిబ్బంది, సంబంధిత శాఖల సిబ్బందిని ప్రత్యేకంగా అభినందిస్తూ జిల్లా చాహత్ బాజ్ పాయి కలెక్టర్ కృతజ్ఞతలు తెలియజేశారు.



## రైతు పక్షపాతి కేసీఆర్.. బీఆర్ఎస్ ప్రభుత్వం

**6న హనుమకొండలో రైతుసదస్సు సభ..హాజరుకానున్న కేటీఆర్**

**అధికసంఖ్యలో రైతులు హాజరుకావాలి**

**మాజీ ఎమ్మెల్యే అరూరి రమేష్**

హనుమకొండ జిల్లా,వాయిస్ టుడే: రైతు పక్షపాతి కేసీఆర్,గత బీఆర్ఎస్ ప్రభుత్వం అని వర్ధన్నపేట మాజీ ఎమ్మెల్యే అరూరి రమేష్ అన్నారు. మే 6 బుధవారం ఉదయం వరంగల్ హంటర్ రోడ్ లోని గ్రీన్ వుడ్ హై స్కూల్ పక్కన నిర్వహించబోయే రైతు సదస్సుకు సంబంధించిన వాల్ పోస్టర్ ను అరూరి రమేష్ నియోజకవర్గ ప్రజాప్రతినిధులు, నాయకులు,కార్యకర్తలతో కలిసి ఆవిష్కరించారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు సదస్సుకు రానున్న సందర్భంగా రైతులు అధికసంఖ్యలో హాజరుకావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పిటిసి మార్గం బిక్షపతి,మాజీ ఎంపీపీ అప్పారావు,మాజీ మండల పార్టీ అధ్యక్షులు తుల్ల కుమారస్వామి,పట్టణ మాజీ అధ్యక్షులు గోధుమల మధు మరియు స్థానిక కౌన్సిలర్లు,మాజీ కౌన్సిలర్లు,ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## కరీంనగర్‌లో కాల్పుల కలకలం

**పిఎంజే జూవెలరీలో దొంగల బీభత్సం**

కరీంనగర్,మే 03(వాయిస్ టుడే): పట్టణంలోని పట్టపగలు పిఎంజే జూవెలరీలోకి అగంతకులు మారుణాయుడలతో ప్రవేశించి సిబ్బందిపై కాల్పులు జరిపి నగలను చోరీ చేశారు.పట్టపగలే దొంగలు కాల్పులు జరుపుతూ చోరీ చేయడంతో నగరం ఉలిక్కి పడింది. పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం దొంగలను పట్టుకోవడానికి 12 పోలీసు బృందాలను ఏర్పాటు చేసి నగరంలో విస్తృత తనిఖీలు చేపట్టారు. పోలీసులు అగంతకుల ఛాయ చిత్రాలను విడుదల చేసి ఆచూకీ తెలిస్తే ప్రజలు సమాచారాన్ని ఇవ్వాలని కోరారు.

వాయిస్

హైదరాబాద్
సోమవారం 4 మే 2026



## ప్రతిపాదిత 'వేస్ట్ టు ఎనర్జీ' (చెత్త నుండి విద్యుత్) ప్లాంట్ వివాదానికి తెర

**- మంత్రి శ్రీధర్ బాబు హామీతో దీక్షలు విరమణ**

**ప్రణవ్ బాబు కు కృతజ్ఞతలు తెలిపిన ప్రజలు**

హుజురాబాద్ మే 3 (వాయిస్ టుడే): హుజూరాబాద్ పట్టణ పరిధిలో ప్రతిపాదించిన 'వేస్ట్ టు ఎనర్జీ' (చెత్త నుండి విద్యుత్) ప్లాంట్ వివాదానికి ఎట్టకేలకు తెరపడింది. గత 42 రోజులుగా జేఏసీ ఆధ్వర్యంలో సాగుతున్న ఆందోళనలు ఫలించాయి. కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ చొరవతో ప్రభుత్వం ఈ ప్రాజెక్టును రద్దు చేస్తామని హామీ ఇవ్వడంతో, జేఏసీ నాయకులు తమ నిరసన దీక్షను విరమించారు. ప్రాజెక్టు వల్ల పర్యావరణానికి కలిగే ముప్పు, స్థానికుల అభ్యంతరాలను వొడితల ప్రణవ్ జిల్లా మంత్రులు, రాష్ట్ర ఇంచార్జి మంత్రుల దృష్టికి తీసుకెళ్లారు. ప్లాంట్‌ను ఇక్కడి నుండి తరలించాలని ఆయన చేసిన విన్నపానికి ప్రభుత్వం సానుకూలంగా స్పందించింది. సీనియర్ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు సచివాలయంలో జేఏసీ నాయకులతో గంటపాటు చర్చలు జరిపి, ప్లాంట్ విషయంలో ముందడుగు వేయబోమని, ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి రద్దు చేస్తామని స్పష్టమైన హామీ ఇచ్చారు. దీక్షా శిబిరాన్ని సందర్శించిన ప్రణవ్ మాట్లాడుతూ.. "ప్రజల శ్రేయస్సే మా ప్రభుత్వ లక్ష్యం. హుజూరాబాద్ బిడ్డగా ఈ ప్రాంత ప్రయోజనాల కోసం నిరంతరం శ్రమిస్తాను" అని పేర్కొన్నారు. అనంతరం జేఏసీ నాయకులకు నిమ్మరసం ఇచ్చి దీక్షను విరమింపజేశారు.

**ఉద్యమం విరమించలేదు.. విరామం మాత్రమే: అఖిలపక్ష కమిటీ**

ప్రభుత్వ హామీతో ఉద్యమానికి తాత్కాలిక విరామం మాత్రమే ఇస్తున్నామని అఖిలపక్ష కమిటీ కన్వీనర్ పల్కల ఈశ్వర్ రెడ్డి స్పష్టం చేశారు. ప్రభుత్వం సరైన సమయంలో అధికారికంగా రద్దు ప్రకటన చేయకపోతే తిరిగి ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ పోరాటంలో మద్దతుగా నిలిచిన ఆయా గ్రామాల సర్పంచులకు, మున్సిపల్ పాలకవర్గానికి, వివిధ రాజకీయ పార్టీలు, ప్రజా సంఘాలు, వ్యాపార వాణిజ్య సంఘాలకు, కుల సంఘాలకు, స్థానిక ప్రజలకు జేఏసీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపింది. 42 రోజుల ఉత్కంఠకు తెరపడటంతో పట్టణ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.



## యువత చెడు అలవాట్లకు బానిస కాకుండా క్రీడల పట్ల ఆసక్తి చూపాలి

**చందుర్తి, రుద్రంగి మండలాల క్రీడాకారులకు**

**కెసిఆర్ కప్ క్రికెట్ కిట్లను అందజేసిన చల్మెడ**

చందుర్తి, మే 3 (వాయిస్ టుడే)యువ క్రీడాకారులను ప్రోత్సహించడానికి కెసిఆర్ కప్ క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభించగా ఇటీవల దిగ్విజయంగా ముగిసింది. ఇందులో భాగంగా పాల్గొన్న జట్లకు ప్రోత్సాహకంగా ఉండేందుకు చందుర్తి మండలంలోని 10, రుద్రంగి 5 జట్ల క్రికెట్ క్రీడాకారులకు ఆదివారం బిఆర్ఎస్ పార్టీ వేములవాడ నియోజకవర్గ ఇన్చార్జి చల్మెడ లక్ష్మీనరసింహారావు వారి చేతుల మీదుగా పంపిణీ చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ కెసిఆర్ కప్ తో క్రికెట్ క్రీడాకారులకు క్రీడా స్ఫూర్తి పెంపొందడమే కాకుండా గ్రామీణ స్థాయి నుండి క్రీడాకారులు తమ ప్రతిభను చాటారన్నారు. టోర్నమెంట్ లో పాల్గొన్న అన్ని జట్లకు క్రికెట్ కిట్లను అందజేసి వారికి ప్రోత్సాహంగా ఉండడమే కాకుండా భవిష్యత్తులో ఇలాంటి క్రీడలను ప్రోత్సహించి క్రీడాకారులను వెలికి తీస్తామని తెలిపారు. యువత చెడు అలవాట్లకు బానిస కాకుండా క్రీడల పట్ల ఆసక్తి చూపేందుకు బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ గారు ఎప్పుడు ముందున్నారని గుర్తు చేశారు. క్రికెట్ ఏ కాకుండా భవిష్యత్తులో కబడ్డీ, వాలీబాల్ టోర్నమెంట్ల నిర్వహించి క్రీడాకారులను ప్రోత్సహిస్తామని తెలిపారు.



## పి ఎం జే కాల్పుల బాధితులను పరామర్శించిన మాజీ మంత్రి గంగుల

కరీంనగర్,మే 03(వాయిస్ టుడే): జిల్లా కేంద్రంలోనీ పి ఎం జె నగల దుకాణంలో జరిగిన దోపిడి ఘటనలో దుండగులు తుపాకీతో జరిపిన కాల్పుల్లో గాయపడి కరీంనగర్ లోనీ పలు ప్రైవేటు ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నవారిని హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి,చొప్పదండి మాజీ ఎమ్మెల్యే సుంకే రవిశంకర్ తో కలిసి బాధితులను మాజీ మంత్రి కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలార్. పరామర్శించారు.ఈ కార్యక్రమంలో నగర బిఆర్ఎస్ అధ్యక్షులు చల్ల హరిశంకర్ పలువురు బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

# హిందూ ఏక్తా యాత్రతో చరిత్ర సృష్టిద్దాం

**హిందువుల సంఘటనా శక్తిని చాటి చెబుదాం**

**స్వచ్ఛందంగా తరలివచ్చేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారు**

**వినూత్న రీతిలో ఇంటింటికీ వెళ్లి బొట్టు పెట్టి యాత్రకు ఆహ్వానించండి**

**మండలాల వారీగా వేలాది మందిని యాత్రకు తీసుకురండి**

**కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ పిలుపు**

**కరీంనగర్ లో కార్పొరేటర్లు,కంటెస్టెడ్ అభ్యర్థులు, పార్టీ జిల్లా నేతలతో బండి సంజయ్ సమావేశం**

**ఏక్తా యాత్ర ఏర్పాట్లు, జన సమీకరణపై చర్చ**



కరీంనగర్,మే 03(వాయిస్ టుడే):ఈనెల 12న కరీంనగర్ లో నిర్వహించే "హిందూ ఏక్తా యాత్ర" ఏర్పాట్లు,జన సమీకరణపై కరీంనగర్ జిల్లా అధ్యక్షులు గంగాడి క్రిష్ణారెడ్డి ఆధ్వర్యంలో కరీంనగర్ లోని గాయత్రీనగర్ బ్యాంకెట్ హాలులో జిల్లా నాయకులతో,సాయంత్రం జ్యోతినగర్ లోని శ్రీ మహాశక్తి బాంక్వెట్ హాలులో కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ కార్పొరేటర్లు,కంటెస్టెడ్ కార్పొరేటర్లతో సమావేశం నిర్వహించారు.కేంద్ర మంత్రి బండి సంజయ్ తోపాటు కరీంనగర్ మేయర్ కొలగాని శ్రీనివాస్, డిప్యూటీ మేయర్ సునీల్ రావు,పార్టీ సీనియర్ నేతలు బాస సత్యనారాయణ,డి.శంకర్,కోమాల ఆంజనేయులు,గుగ్గిళ్ల రమేశ్,నల్లాల ఒదేలు తదితరులు ఈ సమావేశంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా బండి సంజయ్ మాట్లాడుతూఈనెల 12న కరీంనగర్ లో నిర్వహించే "హిందూ ఏక్తా యాత్ర"ను దిగ్విజయవంతం చేద్దాం. రాజకీయాలకు అతీతంగా నిర్వహించే హిందువుల యాత్ర ఇది. చిన్నా,పెద్దా,ముసలి,ముతకా, మహిళా,యువత అనే తేడా లేకుండా కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గం నుండి ప్రజలందరినీ ఏక్తా యాత్రలో భాగస్వాములను చేద్దాం.తద్వారా హిందువుల సంఘటిత శక్తిని ప్రపంచానికి చాటి చెబుదాం.కరీంనగర్ లోని వైశ్యా భవన్ నుండి ఈరోజు సాయంత్రం 4 గంటలకు ప్రారంభమయ్యే యాత్రకు ఈసారి కనీవినీ ఎరగని రీతిలో జనాన్ని భాగస్వాములను చేసి ఏక్తా యాత్రను సక్సెస్ చేద్దాం.అందరం కష్టపడి పనిచేద్దాం. హిందూ సమ్మేళనాలు రాష్ట్రవ్యాప్తంగా విజయవంతమైన నేపథ్యంలో ఆ స్పూర్తితో ఏక్తా యాత్రను విజయవంతం చేద్దాం. మండలాల నుండి అధిక సంఖ్యలో తరలిస్తే వారంతా హిందుత్వం కోసం పనిచేసే యువకులుగా మారే అవకాశమిద్దాం. పండుగ వాతావరణంలో యాత్రకు తరలి రావాలని వినూత్న రీతిలో ప్రజలను ఆహ్వానించాలి.మే 12న,సాయంత్రం 4 గంటలకు,వైశ్యా భవన్ నుండి హిందూ ఏక్తా యాత్ర ప్రారంభం అనే అంశాన్ని ప్రతి ఒక్కరి మైండ్ లో ఫిక్స్ అయ్యేలా ప్రచారం చేయండి.ప్రతి వార్డులో,డివిజన్ లో ఫ్లెక్సీలను ఏర్పాటు చేయాలి.వాల్ రైటింగ్ రాయించండి.రేపటి నుండే మండలాలు,గ్రామాల,పోలింగ్ బూత్ ల వారీగా మీటింగ్ నిర్వహించాలి. మీడియా,సోషల్ మీడియా వేదికలుగా పెద్ద ఎత్తున ప్రచారం నిర్వహించండి అన్నారు.



## కరీంనగర్ మధ్యలో కాల్పులు జరగడం రాష్ట్రంలో లా అండ్ ఆర్డర్ పూర్తిగా విఫలంకి నిదర్శనం

**- హుజురాబాద్ ఎం ఎల్ ఏ పాడి కౌశిక్ రెడ్డి**

**ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హోమ్ శాఖ మంత్రి కూడా కావడంతో పూర్తి బాధ్యత ఆయనదే**

హుజురాబాద్ మే 3 (వాయిస్ టుడే): కరీంనగర్ నడిబొడ్డులో జరిగిన కాల్పుల ఘటనపై హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజల మధ్య బహిరంగంగా కాల్పులు జరగడం రాష్ట్రంలో లా అండ్ ఆర్డర్ పూర్తిగా క్షీణించిందనే దానికి నిదర్శనమని అన్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పై ఎమ్మెల్యే ఘాటుగా విమర్శలు గుప్పించారు. ముఖ్యమంత్రి స్వయంగా హోమ్ శాఖను కూడా నిర్వహిస్తున్నందున, రాష్ట్రంలో జరుగుతున్న ప్రతి లా అండ్ ఆర్డర్ వైఫల్యానికి పూర్తి బాధ్యత ఆయనదేనని స్పష్టం చేశారు. ప్రజల భద్రతను కాపాడాల్సిన బాధ్యత ఉన్న ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని మండిపడ్డారు. ప్రత్యేకంగా కరీంనగర్ సీపీ పనితీరుపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తూ, నగరంలో శాంతి భద్రతలు కాపాడడంలో పోలీస్ వ్యవస్థ పూర్తిగా విఫలమైందన్నారు. పోలీస్ కమిషనర్ నిర్లక్ష్యం కారణంగానే నేరస్తులు బహిరంగంగా కాల్పులకు దిగుతున్నారని విమర్శించారు. మొన్న బోనాలపల్లిలో జరిగిన ఫైరింగ్ ఘటన సమయంలోనే హెచ్చరించినప్పటికీ, పోలీసులు, ఇంటలిజెన్స్ వ్యవస్థ అప్రమత్తంగా వ్యవహరించకపోవడం వల్లే ఈరోజు మరోసారి ఇలాంటి ఘటన పునరావృతమైందని అన్నారు. ఇంటలిజెన్స్ వ్యవస్థను వ్యక్తులపై నిఘా కోసం కాకుండా ప్రజల ప్రాణ రక్షణ కోసం ఉపయోగించాల్సిన అవసరం ఉందని స్పష్టం చేశారు. ప్రభుత్వం వెంటనే స్పందించి కరీంనగర్ సీపీపై కఠిన చర్యలు తీసుకోవాలని, నేరస్తులను తక్షణమే అరెస్టు చేసి కఠిన శిక్షలు విధించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ప్రజల తరఫున మరింత తీవ్రంగా పోరాటం చేస్తామని ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి హెచ్చరించారు.

## హిందువుల ఐక్యతే దేశానికి శ్రీరామ రక్ష

**ఆర్ఎస్ఎస్ విభాగ్ సంపర్క ప్రముఖ్ కుమ్మరి కుంట సుధాకర్ జీ**




చిగురుమామిడి,మే 03(వాయిస్ టుడే): శ్రీ వెంకటేశ్వర స్వామి హిందూ సమ్మేళన సమితి ఆధ్వర్యంలో సుందరగిరి ఉప మండల కేంద్రంలో ఘనంగా హిందూ సమ్మేళనం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ప్రధాన వక్తగా హాజరైన ఆర్ఎస్ఎస్ విభాగ్ సంపర్క ప్రముఖ్ కుమ్మరికుంట సుధాకర్ జీ మాట్లాడుతూ హిందువుల ఐక్యతే దేశానికి శ్రీరామ రక్ష అన్నారు. సనాతన ధర్మ పరిరక్షణకు హిందూ ఐక్యత అత్యంత అవసరమని, కుల మరియు ప్రాంతీయ విభేదాలను పక్కనపెట్టి హిందువులందరూ ఒకే కుటుంబంగా భావించాలని పిలుపునిచ్చారు.రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ స్థాపనకు వంద సంవత్సరాలు పూర్తయ్యాయని,ఈ కాలంలో సంఘం దేశహితం, మాతృభూమి సేవ,హిందూ సంస్కృతి పరిరక్షణ కోసం నిరంతరం పనిచేసిందన్నారు.వందేళ్ల ఉత్సవాల భాగంగా 'పంచ పరివర్తన్' దిశగా సమాజంలో మార్పు తీసుకురావడానికి ప్రయత్నాలు కొనసాగుతున్నాయని తెలిపారు.సామాజిక సమరసత,సంస్కృతి సాంప్రదాయాల పరిరక్షణ, పర్యావరణ సంరక్షణ,కుటుంబ ప్రబోధన్,పౌర నియమావళి వంటి అంశాలను ప్రజల్లోకి తీసుకెళ్లే దిశగా సంఘం కృషి చేస్తోందన్నారు.ముఖ్య అతిథి శ్రీ శ్రీ శ్రీ సనకసనంద మహారాజ్ స్వామి,మహిళా వక్త తిప్పర్తి రమాదేవి మాట్లాడుతూ సనాతన ధర్మం,సంస్కృతి పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు. దేశభక్తి, జాతీయ భావం పెంపొందించుకోవాలని, విదేశీ ప్రభావాలను ఎదుర్కొనేందుకు సమాజంలో హిందూ ఐక్యత అవసరమని సూచించారు.ఈ కార్యక్రమంలో ఉత్సవ సమితి అధ్యక్షులు శ్రీ రామోజు రాజ్ కుమార్ ,సమితి బాధ్యులు, సుందరగిరి గ్రామ సర్పంచ్ జంగా శిరీష రమణ రెడ్డి వివిధ గ్రామాల ప్రజాప్రతినిధులు , హనుమాన్ భక్తులు పాల్గొన్నారు.

# మోదీ సభకు స్వచ్ఛందంగా తరలిరండి

**కనీవినీ ఎరగని రీతిలోసభను సక్సెస్ చేద్దాం**

**కరీంనగర్ నుండి అధిక సంఖ్యలో తరలిద్దాం**

**బీజేపీ శ్రేణులకు కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ పిలుపు**

**జిల్లా పార్టీ నేతలతో బండి సంజయ్ సమావేశం**

**కరీంనగర్ లో బీజేపీ జిల్లా కార్యాలయ నూతన భవనానికి కేంద్ర మంత్రి భూమిపూజ**

**మేయర్,డిప్యూటీ మేయర్, కార్పొరేటర్లుసహా ముఖ్య నేతల హాజరు**



కరీంనగర్,మే 03 (వాయిస్ టుడే): ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఈనెల 10న హైదరాబాద్ రానున్న నేపథ్యంలో సికింద్రాబాద్ పరేడ్ మైదానంలో నిర్వహించే బహిరంగ సభను కనీవినీ ఎరగని రీతిలో విజయవంతం చేయాలని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ బీజేపీ కార్యకర్తలకు పిలుపునిచ్చారు.రాష్ట్రంలోని ప్రతి కార్యకర్త స్వచ్ఛందంగా సభకు తరలిరావాలని కోరారు. ముఖ్యంగా కరీంనగర్ జిల్లా నుండి అత్యధిక సంఖ్యలో ప్రజలను తరలించాలని జిల్లా పార్టీ నేతలకు సూచించారు. కరీంనగర్ లోని గాయత్రీనగర్ లో బీజేపీ జిల్లా కార్యాలయ నూతన భవన నిర్మాణానికి కేంద్ర మంత్రి బండి సంజయ్ భూమి పూజ చేశారు. ఈ భూమి పూజ కార్యక్రమానికి బీజేపీ కార్పొరేటర్లతోపాటు జిల్లాలోని పార్టీ నాయకులంతా భారీ ఎత్తున తరలివచ్చారు.వారందరితో కలిసి భూమి పూజ నిర్వహించిన బండి సంజయ్ అనంతరం జిల్లా అధ్యక్షులు గంగాడి క్రిష్ణారెడ్డి ఆధ్వర్యంలో గాయత్రి బ్యాంకెట్ హాలులో జిల్లా మండలాధ్యక్షులు,ముఖ్య నేతల సమావేశంలో పాల్గొన్నారు. ఈనెల 10న ప్రధానమంత్రి నరేంద్రమోదీ మోదీ సికింద్రాబాద్ పరేడ్ మైదానంలో నిర్వహించే సభకు రానున్న నేపథ్యంలో,బహిరంగ విజయవంతం,జన సమీకరణపై ఆయా నేతలతో చర్చించారు. కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ కొలగాని శ్రీనివాస్,డిప్యూటీ మేయర్ సునీల్ రావు,పార్టీ సీనియర్ నేతలు బాస సత్యనారాయణ, కోమాల ఆంజనేయులు,గుగ్గిళ్ల రమేశ్, నల్లాల ఒదేలు తదితరులు ఈ సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా బండి సంజయ్ మాట్లాడుతూ ప్రియతమ ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఆపరేషన్ సింధూర్ తరువాత తొలిసారి రాష్ట్రానికి వస్తున్నారు.3వ సారి ప్రధాని పగ్గాలు చేపట్టిన తరువాత హైదరాబాద్ తొలిసారి రాబోతున్నారు.ఈ నేపథ్యంలో రాష్ట్రంలోని ప్రతి బీజేపీ కార్యకర్త స్వచ్ఛందంగా తరలిరావాలి.కరీంనగర్ జిల్లా నుండి వేల సంఖ్యలో జన సమీకరణ చేద్దాం.వేలాది సంఖ్యలో ప్రజలను పరేడ్ మైదానానికి తరలిద్దాం.బీజేపీ నాయకులంతా తమ అనుచరులు,టీంతో తప్పనిసరిగా పరేడ్ మైదానానికి తరలి రావాలి. ప్రతి ఒక్కరూ మోదీ సభకు ఆహ్వానిస్తూ మీడియా,సోషల్ మీడియా ద్వారా ప్రచారం నిర్వహించాలి. మీ గ్రామాలు, వార్డులు, మండలాల పరిధిలో వాల్ రైటింగ్ రాయించండి. సభకు హాజరయ్యేందుకు సిద్ధంగా ఉన్న వారికి తగిన రవాణా,భోజన సౌకర్యాలు కల్పించాలి.మోదీ సభ సక్సెస్ తో రాష్ట్రంలో ఎప్పుడు ఎన్నికలు వచ్చినా బీజేపీ విజయం తథ్యమనే సంకేతాలు పంపుదాం అన్నారు.

VOICE OF PRAJALU
వాయిస్ ఆఫ్ ప్రజలు
ప్రజల గొంతుక - నిజం కోసం..



# బంగారం కొంటామని వచ్చి కాల్పులు

**దుండగులను కచ్చితంగా పోలీసులు పట్టుకుంటారనే నమ్మకముంది**

**పోలీస్ కమిషనర్ ఆధ్వర్యంలో పోలీసులు దుండుగుల కోసం గాలింపు**

**హుటాహుటిన జ్యువెల్లరీ షాపుకు వెల్లిన కేంద్ర మంత్రి**

**చోరీ ఘటనపై ఆరా**

**దుండుగులను అడ్డుకునేందుకు సిబ్బంది చూపిన తెగవ ప్రశంసనీయమన్న బండి సంజయ్**

**కాల్పుల ఘటనలో గాయపడ్డ వారికి మెరుగైన చికత్స కోసం హైదరాబాద్ తరలిస్తున్నామని వెల్లడి**



కరీంనగర్,మే 03 (వాయిస్ టుడే): బంగారం కొనుగోలు చేస్తామని పీఎంజే జ్యువెలరీ షాపులోకి చొరబడి కాల్పులు జరిపారని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ అన్నారు.అనుకోని సంఘటన ఇది.ఈ ఘటన జరిగే సమయానికి కొద్ది నిమిషాల ముందు ఈ ఏరియాలోనే పలు అభివృద్ధి పనుల శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొన్న.పోలీసులు కూడా ఉన్నారు. ఘటన సమాచారం తెలిసిన వెంటనే పోలీసులు కరీంనగర్ ను జల్లెడ పడుతున్నారు.దుండుగలను కచ్చితంగా పట్టుకుంటారనే నమ్మకం ఉంది"అని తెలిపారు.కరీంనగర్ లోని జ్యోతినగర్ పీఎంజే జ్యువెలరీ షాపు సిబ్బందిపై దుండగుల కాల్పుల ఘటన సమాచారం తెలిసిన వెంటనే కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ నగర మేయర్ కొలగాని శ్రీనివాస్, స్థానిక కార్పొరేటర్ బోయినిపల్లి ప్రవీణ్ కుమార్ తదితరులతో కలిసి ఘటన స్థలానికి వెళ్లారు.జ్యువెలరీ షాపులోని సీసీ పుటేజీని పరిశీలించారు.కాల్పుల ఘటనపై షాపు సిబ్బంది వద్ద ఆరా తీశారు. అసలేం జరిగింది అనే అంశంపై అడిగి తెలుసుకున్నారు.ఆ తరువాత పోలీస్ కమిషనర్ తోపాటు స్థానిక పోలీసులతో మాట్లాడారు.అనంతరం మీడియాతో మాట్లాడుతూ కేంద్ర మంత్రి బండి సంజయ్ మాట్లాడుతూ ఇది అనుకోని సంఘటన.అత్యంత దురదృష్టకరం.సీసీ పుటేజీ,సిబ్బంది చెప్పిన వివరాలను బట్టి మొత్తం ఐదుగురు దుండుగులు చోరీ చేయడానికి జ్యువెలరీ షాపులోకి వచ్చి కాల్పులు జరిపినట్లు తెలుస్తోంది.తొలుత ఒక వ్యక్తి వచ్చి 20 గ్రాముల చైన్ కావాలి చూపాలన్నారు.కాసేపటికే మరో ఇద్దరు వచ్చి గోల్డ్ అభరణాలు కొంటాం. చూపాలన్నారు.బంగారు ఆభరణాలు చూపిస్తున్న సమయంలో మరో ఇద్దరు వచ్చారు.దుండుగులు తెలుగు,హిందీ భాషలు మాట్లాడుకున్నారు.ఐదుగురు కలిసి తుపాకులు చూపించి బెదిరించి అభరాణలను చోరీ చేసేందుకు యత్నించారు.అడ్డుకున్న షాపు సేల్స్ మేనేజర్, ఇతర సిబ్బందిపై కాల్పులు జరిపారు. సిబ్బంది చాలా ధైర్యంగా తెగించి అడ్డుకున్నారు.ఆ క్రమంలోనే వారికి గాయలయ్యాయి. ఇప్పటి వరకైతే ప్రాణాపాయం ఏమీ లేదని డాక్టర్లు చెబుతున్నారు.అయినప్పటికీ బాధితులకు మెరుగైన చికిత్స కోసం హైదరాబాద్ కు తరలిస్తున్నాం.ఈ ఘటన జరిగే సమాయానికంటే 10 నిమిషాలకు ముందే షాపు సమీపంలోనే అభివృద్ధి పనులను ప్రారంభించే కార్యక్రమంలో పాల్గొన్నా. ఘటన జరిగిన వెంటనే నగర పోలీస్ కమిషనర్ ఆధ్వర్యంలో పోలీసులు అప్రమత్తమై కరీంనగర్ ను చుట్టుముట్టారు.దుండుగులను పట్టుకుంటారనే నమ్మకం ఉంది. ఏదేమైనా అధికారులు సీసీ పుటేజీ పరిశీలిస్తున్నారు.కమాండ్ కంట్రోల్ రూంలోని సీసీ పుటేజీ పరిశీలిస్తున్నారు.క్లూస్ టీం వచ్చింది. బాధితుల స్టేట్ మెంట్ తీసుకుంటున్నారు.దొంగ తనం చేయడానికే షాపులోకి చొరబడ్డట్లు తెలుస్తోంది.సిబ్బంది అడ్డుకోవడంతో ఒక బ్యాగును ఇక్కడే జార విడిచారు. ఎంత గోల్డ్,ఇతర అభరణాలు ఎత్తుకెళ్లారనేది పోలీసుల విచారణలో తేలుతుంది.



## వర్షంలోనూ... 'భరోసా'!

**మంత్రి పొంగులేటి వినతుల స్వీకరణ**

ఖమ్మం, మే 3(వాయిస్ టుడే ): వాన ధారగా కురుస్తోంది.. బయట ఉంటే తడిసి ముద్దవ్వక తప్పని పరిస్థితి. కానీ, తమ గోడు వినే 'పెద్దన్న' వచ్చాడని తెలిసి ఆ వానను కూడా ప్రజలు లెక్కచేయలేదు. ప్రజల కష్టాలు తీర్చేందుకు వచ్చిన మంత్రి పొంగులేటి సైతం వర్షానికి వెరవలేదు. సభా ప్రాంగణం తడిసినా, స్కూలు గదిని వేదికగా చేసుకుని బాధితుల కన్నీళ్లు తుడిచారు. పాలేరు నియోజకవర్గంలో ఆదివారం సాయంత్రం జరిగిన 'ప్రజా దర్బార్'లో కనిపించిన దృశ్యమిది! తిరుమలాయపాలెం మండలం బచ్చోడు క్లస్టర్ పరిధిలోని 12 గ్రామ పంచాయతీల ప్రజల కోసం జిల్లా పరిషత్ హైస్కూల్ ఆవరణలో మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి ప్రజా దర్బార్ నిర్వహించారు. సభ సాగుతున్న తరుణంలో ఒక్కసారిగా వాతావరణం మారి వర్షం కురిసింది. జనం చెల్లాచెదురవుతున్న సమయంలో మంత్రి అధికారులను అప్రమత్తం చేశారు. వెంటనే పాఠశాలలోని ఒక తరగతి గదిలోకి వెళ్లి, అక్కడే బెంచీలపై కూర్చుని ప్రజల నుంచి అర్జీలను స్వీకరించారు. వర్షంలో తడుస్తూ వచ్చిన బాధితులకు "నేను ఉన్నాను.. మీ సమస్యలు త్వరగా పరిష్కరిస్తాం" అని అభయమిచ్చా అంతకుముందు సభను ఉద్దేశించి మంత్రి ప్రసంగిస్తూ... "ప్రజలు తమ సమస్యల కోసం ఆఫీసుల చుట్టూ చెప్పులు అరిగేలా తిరిగే పాత పద్ధతులకు స్వస్తి పలకాలి. ప్రభుత్వమే నేరుగా మీ గడప వద్దకు వచ్చి సేవలు అందించాలనేది ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆకాంక్ష. అందుకే ఈ క్లస్టర్ స్థాయి ప్రజా దర్బార్లను నిర్వహిస్తున్నాం" అని పేర్కొన్నారు.

## వేముల సత్యమూర్తికి ఘన సన్మానం

**బిఏఐ వైస్ ప్రెసిడెంట్‌గా ఎన్నికైన సత్యమూర్తి**




కాజీపేట,వాయిస్ టుడే: బిల్డర్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా సౌత్-1 వైస్ ప్రెసిడెంట్ గా ఎన్నికైన వేముల సత్యమూర్తిని రాష్ట్ర మరియు ఉమ్మడి వరంగల్ జిల్లా బిల్డర్స్ అసోసియేషన్ ప్రతినిధులు ఘనంగా సన్మానించారు. ఆదివారం రాత్రి మడికొండలోని సత్యసాయి కన్వెన్షన్ హాల్లో ఏర్పాటు చేసిన సన్మాన కార్యక్రమంలో సత్యమూర్తి దంపతులను వర్ధన్నపేట మాజీ ఎమ్మెల్యే ఆరూరి రమేష్,తెలంగాణ స్టేట్ సీడ్ ఆయిల్ కార్పొరేషన్ చైర్మన్ జంగా రాఘవరెడ్డి తదితరులు శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వరంగల్ ముద్దుబిడ్డ,బడుగు బలహీన వర్గానికి చెందిన వేముల సత్యమూర్తి గారు బిల్డర్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా సౌత్-1 వైస్ ప్రెసిడెంట్ గా ఎన్నికవ్వడం వరంగల్ జిల్లాకు గర్వకారణం అన్నారు. అనేకమందిని నిర్మాణరంగంలో ఏ-1 కాంట్రాక్టర్లుగా తీర్చిదిద్దిన చరిత్ర కలిగిన మహానుభావుడు సత్యమూర్తి అని అన్నారు. ఇప్పుడిప్పుడే నిర్మాణ రంగంలో అడుగుపెడుతున్న యువకులు సత్యమూర్తి గారిని ఆదర్శంగా తీసుకోవాలన్నారు. సత్యమూర్తి గారి దీవెనలతో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో వందల సంఖ్యలో కాంట్రాక్టర్లుగా ఎదిగారని..అంతటి గొప్ప మనసున్న మనిషి అని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వరంగల్ జిల్లా బిల్డర్స్ అసోసియేషన్ ప్రతినిధులు, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు, సత్యమూర్తి అభిమానులు పాల్గొన్నారు.



## మున్నూరు కాపుల ఐక్యతకు డిజిటల్ వేదిక

**'మున్నూరు కాపు' మొబైల్ యాప్ ప్రారంభం**

కరీంనగర్,మే 03(వాయిస్ టుడే): మున్నూరు కాపు సమాజం ఐక్యత, అభివృద్ధి లక్ష్యంగా తెలంగాణ మున్నూరు కాపు జర్నలిస్టు ఫోరం రూపొందించిన ప్రత్యేక మొబైల్ యాప్‌ను నగరంలోని తారక్ హోటల్‌లో మున్నూరు కాపు రాష్ట్ర అధ్యక్షులు కొత్త లక్ష్మణ్ పటేల్ ముఖ్య అతిథిగా హాజరై యాప్‌ను ఆవిష్కరించి ప్రసంగించారు.సమాజంలోని విద్యావంతులు, వైద్యులు, ఉద్యోగులు, వ్యాపారవేత్తలను ఒకే వేదికపైకి చేర్చి,పరస్పరం సహకరించుకునేలా ఈ యాప్‌ను తీర్చిదిద్దారు.ముఖ్యంగా యువతకు విద్య, ఉపాధి,వ్యాపార రంగాల్లో మార్గదర్శకత్వం అందించడానికి,అత్యవసర సమయాల్లో ఒకరికొకరు తోడ్పాటునందించుకోవడానికి ఈ డిజిటల్ వేదిక కీలకం కానుంది.ఇదివరకు సూర్యాపేటలో యాప్ ను ప్రారంభించినట్లు తెలిపారు. దశలవారీగా రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాల్లో ఈ యాప్ ను ప్రారంభించినట్లు తెలిపారు



మున్నూరుకాపు కుటుంబ సర్వే డిజిటల్ ఐక్యవేదిక కోసం పైలెట్ ప్రాజెక్టుగా సూర్యాపేట కరీంనగర్ను ఎన్నుకున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో మున్నూరు కాపు జర్నలిస్ట్ ఫోరం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు వేల్పుల శ్రీనివాస్ పటేల్ సూదుల వెంకటరమణ పటేల్, కరీంనగర్ జిల్లా మున్నూరుకాపు జర్నలిస్టులు పాల్గొని విజయవంతం చేశారు.



## దోపిడి జరిగిన జ్యువెలరీనీ సందర్శించిన ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం

కరీంనగర్,మే 03(వాయిస్ టుడే): నగరంలోని పీఎంజే జ్యువెలరీలో గుర్తు తెలియని దుండగులు చొరబడి కాల్పులు జరపగా ఘటనా స్థలాన్ని చొప్పదండి ఎమ్మెల్యే, కరీంనగర్ డీసీసీ అధ్యక్షులు మేడిపల్లి సత్యం సందర్శించారు.ఈ సందర్భంగా ఘటనకు సంబంధించి సిబ్బందిని వివరాలు అడిగి తెలుసుకుని వెంటనే ఘటనకు కారకులైన వారిని కఠినంగా శిక్షించాలని పోలీసు శాఖను ఆదేశించడం జరిగింది.ఘటనపై విచారం వ్యక్తం చేసి,గాయపడిన వారికి మెరుగైన వైద్యంతో పాటు,ప్రభుత్వం నుండి అన్నిరకాలుగా సహాయ సహకారాలు అందేలా చూస్తానని హామీ ఇచ్చారు.





## బాధితురాలికి అండగా నిలిచిన మంత్రి పొంగులేటి

ఖమ్మం, మే 3( వాయిస్ టుడే ): అధికారం అంటే ఆజ్ఞాపించడం కాదు.. ఆపదలో ఉన్నవారి కన్నీరు తుడవడమేనని తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి మరోసారి నిరూపించారు. సామాన్యుల సమస్యలను నేరుగా వినేందుకు ఆయన నిర్వహిస్తున్న 'ప్రజా దర్బార్' ఒక నిరుపేద మహిళ జీవితంలో కొత్త వెలుగులు నింపింది. ఎడమ కాలు లేక, కనీసం అడుగు తీసి అడుగు వేయలేని స్థితిలో ఉన్న ఓ బాధితురాలి ఆవేదన చూసి చలించిన మంత్రి.. కేవలం రెండు గంటల వ్యవధిలోనే ఆమెకు ఊతమిచ్చారు. మండలంలోని గట్టుసింగారం గ్రామానికి చెందిన షేక్ షకీనా అనే మహిళకు ఎడమ కాలు లేదు. నడవలేక, తన పనులు తాను చేసుకోలేక నిత్యం నరకయాతన పడుతున్న ఆమె, ఆశగా ప్రజా దర్బార్‌కు చేరుకుంది. తన దీనస్థితిని మంత్రి పొంగులేటికి వివరిస్తూ.. "అయ్యా.. నా కాలు లేక బతుకు భారమైంది.. ఒక చక్రాల కుర్చీ ఉంటే ఎవరి మీద ఆధారపడకుండా నా పనులు నేను చేసుకుంటాను" అని వేడుకుంది. ఆ మహిళ ఆర్తిని చూసిన మంత్రి మనసు వెన్నలా కరిగిపోయింది. "అమ్మా.. దిగులు పడకు, నేనున్నాను" అని భరోసా ఇచ్చారు.

**- మెరుపు వేగంతో భరోసా**

మంత్రి ఆదేశం మెరుపు తీగలా పనిచేసింది. విన్నపం అందిన కేవలం 120 నిమిషాల్లోనే అధికారులు కొత్త వీల్ ఛైర్‌ను సిద్ధం చేశారు. జిల్లా కలెక్టర్ సమక్షంలో మంత్రి పొంగులేటి స్వయంగా ఆమె పక్కన నిలబడి, ఆత్మీయంగా పలకరిస్తూ వీల్ ఛైర్‌ను అందజేశారు. సమస్య చెప్పిన కొద్దిసేపటికే పరిష్కారం లభించడంతో ఆ మహిళ కళ్లలో మెరిసిన ఆనంద బాష్పాలే పొంగులేటి ప్రజా పాలనకు నిదర్శనంగా నిలిచాయి. తక్షణమే స్పందించి తనకు అండగా నిలిచిన మంత్రికి షకీనా మనసారా కృతజ్ఞతలు తెలిపారు. నియోజకవర్గవ్యాప్తంగా ప్రజా దర్బార్‌లు నిర్వహిస్తూ, ప్రజల వద్దకే పాలనను తీసుకెళ్తున్న మంత్రి పొంగులేటి తీరుపై ప్రజల నుంచి పెద్ద ఎత్తున హర్షం వ్యక్తమవుతోంది.

## రామ్మోహన్రావును సన్మానించిన పువ్వాడ అజయ్



ఖమ్మం, మే 3( వాయిస్ టుడే ): ఖమ్మం కార్పొరేషన్ కార్పొరేటర్ల పదవీకాలం ముగుస్తున్న సందర్భంగా మాజీ మంత్రివర్యులు గౌరవనీయులు పువ్వాడ అజయ్ కుమార్ 36వ డివిజన్ కార్పొరేటర్ పసుమర్తి రామ్మోహన్ రావు ని ఘనంగా సన్మానించారు అలాగే ఖమ్మం పట్టణంలో మరియు డివిజన్లో నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ ఎప్పుడు ఏ సమస్యను పరిష్కరిస్తూ నవ్వుతూ అందరిని పలకరిస్తూ డివిజన్ అభివృద్ధి కోసం ఐదు సంవత్సరాలు నిర్విరామంగా ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు సంక్షేమ కార్యక్రమాలు ప్రజలకు చేరవేస్తూ నిత్యం ప్రజల్లో ఉంటూ ఫోన్లో అయినా సమస్య ఉంది అని తెలియజేస్తే పరిష్కరిస్తూ డివిజన్ అభివృద్ధి కోసం పాటుపడుతూ నిరంతరం కష్టపడుతూ ఉన్నటువంటి పసుమర్తి రామ్మోహన్రావు రాబోయే రోజుల్లో కూడా మరింత మెజార్టీతో కార్పొరేటర్ ఉన్నత పదవి రావాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున

వాయిస్
హైదరాబాద్
సోమవారం 4 మే 2026



## అంబేద్కర్ స్ఫూర్తితో డాక్టర్ రేట్ ఘనంగా సన్మానం

రాయికల్( వాయిస్ టుడే): రాయికల్ పట్టణంలోనే మొట్టమొదటి సారిగా ఉస్మానియ టెక్నాలజీ పార్మసీ విభాగంలో పీహెచ్ డీ చేసిన లింగంపల్లి అలియాస్ ఆదిముల్క సంధ్యను మాదిగ యువజన సంఘం సభ్యులు ఘనంగా సన్మానించారు ఇట్టి సందర్భంగా సంఘ సభ్యులు మాట్లాడుతు అత్యంత కష్టతరమైన పార్మసీ విభాగంలో కిష్టమైన అంశంపై పి హెచ్ డి చేయడం కోసం ఆమె పడ్డ కష్టానికి కుటుంబ సభ్యుల ప్రోత్సాహానికి ఇన్నాళ్ళకు అరుదైన గౌరవం దక్కిందని న్యాయవాది అయిన లింగంపెల్లి సురేష్ భార్య అయినా సంధ్య ను వివాహం అయినక పి హెచ్ డి వరకు చదివించి మహిళా సాధికారత పట్ల అయన పూలె ,అంబెద్కర్ ఆలోచన విధానంతో ముందు సాగడం అభినందనీయం అని అన్నారు, ఇట్టి సందర్భంగా డాక్టర్ సంధ్య మాట్లాడుతు పేద మధ్యతరగతి కుటుంబాలలో మహిళల ఉన్నత విద్యా సాద్యపాడడం లేదని చదుకోవాలనే ఆశ ఉన్న ఇంటి పరిమితమైన అనేక మంది గృహిణి లు వారి కుటుంబ సభ్యులు చదివిపించుటకు ముందుకు రావాలని కోరారు అనేక ఆర్థిక సామజిక కష్టాలు వచ్చిన నా కుటుంబలు వెన్నుదన్నుగా ఉండి నన్ను డాక్టర్ రేట్ వరకు నడిపించారని ముఖ్యంగా మా అత్తమామలు సైతం సహరించారని అన్నారు ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు లింగంపల్లి సుభాష్ ఉపాధ్యక్షులు మారంపల్లి లక్ష్మీ నర్సయ్య , దొనకంటి రాజేందర్ లింగంపల్లి రాజేష్ అగ్గిమల్ల హన్మండ్లు లింగంపల్లి భూమయ్య తదితరులు పాల్గొన్నారు.



## వి.బి.ఎస్ ముగింపు కార్యక్రమంలో చిన్నారులకు బహుమతుల ప్రదానం

### జహీరాబాద్ మహిళ కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీమతి ఆస్మా

ఝరాసంగం మే03 (వాయిస్ టుడే): జహీరాబాద్ మండలంలోని చిరాగ్‌పల్లి గ్రామంలో ఉన్న న్యూ అపోస్తొలిక్ చర్చిలో గత వారం రోజులుగా నిర్వహించిన వి.బి.ఎస్ వేకెషన్ బైబిల్ స్కూల్. తరగతుల ముగింపు కార్యక్రమానికి జహీరాబాద్ నియోజకవర్గ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు శ్రీమతి అస్మా ముఖ్య అతిథిగా హాజరయ్యారు.శ్రీమతి అస్మా మాట్లాడుతూ, యేసు క్రీస్తు బోధనలు అత్యంత ప్రభావవంతమైనవి అని, చిన్ననాటి నుంచే పిల్లలు మంచి ప్రవర్తన, క్రమశిక్షణ, పరస్పర సహకారం వంటి విలువలను అలవరుచుకోవాలని సూచించారు. వి.బి.ఎస్ వేదిక పిల్లలలో దాగి ఉన్న నైపుణ్యాలను వెలికితీసేందుకు గొప్ప అవకాశమని, అలాగే తల్లిదండ్రులు కూడా ఇలాంటి కార్యక్రమాలలో పాల్గొని పిల్లలు మంచి లక్ష్యాలను ఏర్పరచుకుని వాటిని సాధించుకునేందుకు ప్రోత్సహించాలన్నారు. ఆధ్యాత్మికంగా ఎదగడానికి కూడా ఇవి మంచి అవకాశాలు అని పేర్కొన్నారు. కార్యక్రమంలో చిన్నారులు ప్రదర్శించిన నాటికలు, నృత్యాలు, పాటలు, బైబిల్ కథలు మరియు ఆధ్యాత్మిక సత్యాలు అందరినీ ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా ఉత్తమ ప్రదర్శన చేసిన చిన్నారులకు బహుమతులను అందజేశారు. అనంతరం పాస్టర్ యం. అశోక్ సన్మానించారు. ఈ కార్యక్రమంలో లేమెన్ లాజర్ , తుకారాం, అనిల్, రమేశ్, అబ్రహం, సంఘస్తులు మరియు ఇతరులు పాల్గొన్నారు.



## జహీరాబాద్ మెథడిస్టు చర్చ్‌లో 96వ జాతర మహోత్సవం

### పాల్గొన్న తెలంగాణ రాష్ట్ర ఇండస్ట్రియల్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ మొహమ్మద్ తన్వీర్

ఝరాసంగంమే03 : జహీరాబాద్‌లోని మెథడిస్టు చర్చ్‌లో నిర్వహించిన 96వ జాతర మహోత్సవ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ఇండస్ట్రియల్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ మొహమ్మద్ తన్వీర్. ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, జాతర మహోత్సవాలు మన భారతీయ సంస్కృతి, సంప్రదాయాల ప్రతిబింబమని పేర్కొన్నారు. ఇలాంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు సమాజంలో ఐక్యత, సౌభ్రాతృత్వాన్ని పెంపొందించడంలో ముఖ్యపాత్ర పోషిస్తాయని అన్నారు. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని భక్తి శ్రద్ధలతో కార్యక్రమాన్ని విజయవంతం చేసిన తీరు అభినందనీయమని ఆయన ప్రశంసించారు. పరస్పరం సహకారంతో ప్రతి సంవత్సరం ఇలాంటి ఆధ్యాత్మిక వేడుకలను మరింత ఘనంగా నిర్వహించాలని పిలుపునిచ్చారు. ఈ జాతర మహోత్సవం అందరికీ శాంతి, ఆనందం, ఐశ్వర్యం కలగాలని ఆకాంక్షిస్తూ, కార్యక్రమం విజయవంతం కావడానికి కృషి చేసిన నిర్వాహకులకు ప్రత్యేక అభినందనలు తెలిపారు.

# విద్యతోనే లక్ష్యాన్ని సాధించాలి

### విద్యతోనే తమ లక్ష్యాన్ని సాధించి దేశానికి, కని పెంచిన తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలి

### భారతదేశం మంచి దేశంగా మార్చాల్సిన బాధ్యత యువకులు పైనే ఉంది

### ఎస్ ఐ ఓ జాతీయ అధ్యక్షులు అబ్దుల్ హాఫీజ్




ఖమ్మం, మే 3( వాయిస్ టుడే ): నేటి యువత విద్యతోనే తమ లక్ష్యాన్ని సాధించి దేశానికి, కని పెంచిన తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని స్టూడెంట్ ఇస్లామిక్ ఆర్గనైజషన్ ఆఫ్ ఇండియా ఎస్ ఐ ఓ జాతీయ అధ్యక్షులు అబ్దుల్ హాఫీజ్ అన్నారు. స్థానిక భక్త రామదాసు కళా క్షేత్రం లో ఎస్ ఐ ఓ జిల్లాస్థాయి కాన్ఫరెన్స్ నిర్వహించారు. ముందుగా అతిథిగా పాల్గొన్న జమాతే ఇస్లామీ హింద్ జాతీయ కార్యదర్శి హమీద్ మహమ్మద్ ఖాన్ మాట్లాడుతు లౌకిక విద్యకే పరిమితం కాకుండా, ఉన్నతమైన ధార్మిక విలువలను అలవరుచుకోవాలని అల్లాహ్ మరియు ప్రవక్త చూపిన మార్గాన్ని అనుసరించడమే నిజమైన విజయమని ఆయన పేర్కొన్నారు.ఇష్టానుసారం కాకుండా, దైవం కోరుకున్న విధంగా జీవి తాన్ని గడపాలని సూచించారు. ప్రస్తుత సోషల్ మీడియా యుగంలో యువత బ్రాండెడ్ మొబైళ్ళు, బట్టలు, కార్ల వెంట పడుతూ వాటినే హోదాగా భావిస్తున్నారని, ఈ రంగుల ప్రపంచంలో పడి అసలైన జీవిత లక్ష్యాన్ని మరచిపోవద్దని హెచ్చరించారు అనంతరం తెలంగాణ జమాఅతె ఇస్లామి హింద్ రాష్ట్ర ఉపాధ్యక్షులు సాదిఖ్ అహ్మద్ మాట్లాడుతు నేటి యువత మద్యం జూదం బెట్టింగ్ మొబైల్ గేమ్ లాంటి చెడు మార్గాలను వదిలి, నవ సమాజ నిర్మాణానికి తోడ్పాటు అందించాలని దానికి కావాల్సిన వనరులను సమకూర్చుకోవాలని అన్నారు, ఎస్ ఐ ఓ తెలంగాణ అధ్యక్షులు ఫరాజ్ అహ్మద్ మాట్లాడుతు యువత మనసులో శాంతి, ఆలోచనలో స్పష్టత కావాలంటే దైవ మార్గమే శరణ్యమని, యువత వ్యక్తిగత వికాసం మరియు సమాజ నిర్మాణం కోసం ఎస్ ఐ ఓ తో కలిసి నడవాలని కోరారు అనంతరం ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఎస్ ఐ ఓ జాతీయ అధ్యక్షులు అబ్దుల్ హాఫీజ్ మాట్లాడుతు యువకులు న్యాయం కోసం నిలబడానికి ముందుండాలని మరియు మంచి చేసే వారికి పూర్తి సహకారం అందించాలని అన్నారు ఇవాళ భారతదేశం మంచి దేశంగా మార్చాల్సిన బాధ్యత యువకులు పైనే ఉందని అన్నారు అది యువకులలో దైవము ఉంటేనే సాధ్యమవుతుందని అన్నారు ప్రస్తుత కాలంలో యువత అనేక సవాళ్లను ఎదుర్కొంటోంది. విద్యలో వెనుకబడటం, జీవితంలో స్పష్టమైన లక్ష్యం లేకపోవడం, నిరుద్యోగ భయం, సోషల్ మీడియా దుర్వినియోగం, మరియు నైతిక విలువల నుండి దూరమవడం, ప్రతిభ ఉన్నప్పటికీ, సరైన మార్గదర్శకత్వం లేక చాలామంది యువత దారి తప్పుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కాన్ఫరెన్స్ ద్వారా యువతకు దిశానిర్దేశం చేస్తూ, విద్య, లక్ష్య సాధన, నైతిక విలువలు మరియు సామాజిక బాధ్యతలపై అవగాహన కల్పించి వారిలో మనోధైర్యాన్ని నింపారు.చివరిగా ఇంటర్మీడియట్ నందు మంచి ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు మెమొంటోస్ మరియు సర్టిఫికెట్ ద్వారా సత్కరించడం జరిగింది. కార్యక్రమానికి ముందు ఎస్.ఐ.ఓ కార్యకర్తలు, యువకులు భారీ సంఖ్యలో పాల్గొని జాతీయ అధ్యక్షుడిని ఓపెన్ టాప్ జీపులో జడ్ పి సెంటర్ నుండి సభా ప్రాంగణం వరకు భారీ బైక్ ర్యాలీ ద్వారా ఘనస్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో ఎస్ ఐ ఓ ఆర్గనైజర్ సెక్రెటరీ అష్ఫాక్ అహ్మద అసిస్టెంట్ దావా సెక్రెటరీ అమెర్ ఉసామా, జమాఅతె ఇస్లామి హింద్ నగర అధ్యక్షులు జైనుల్ పాషా,సెంట్రల్ అధ్యక్షులు ఇంతియాజ్,సౌత్ అధ్యక్షులు సయ్యద్ నిజాముద్దీన్, నార్త్ అధ్యక్షులు మొహమ్మద్ యూసుఫ్ షరీఫ్, వెస్ట్ అధ్యక్షులు అబ్దుస్ సుబుర్, ఎస్ ఐ ఓ పట్టణ అధ్యక్షులు మతిన్ ,జిల్లా మీడియా సెక్రెటరీ అబ్దుల్ మలిక్ ,ఎంపీజే రాష్ట్ర ఉపాధ్యక్షులు షేక్ ఖాసిం, ఐట రీజనల్ సెక్రెటరీ అబ్దుల్ ముజీబ్, ఎస్ ఐ ఓ సభ్యులు తౌసిఫ్ అహ్మద్ ఖాన్, మునీర్ అహ్మద్ ఖాన్, నాజిమ్ ,అసిల్, హంజా,అనస్, రయాన్ అబ్దుల్ రెహమాన్, అమాన్, హుజెఫా, అర్షాద్, ఖాజా జైద్, ఎజాజ్,అష్ఫాక్ మరియ పట్టణ నలువైపుల నుండి యువత విద్యార్థులు వారి తల్లిదండ్రులు అత్యధిక సంఖ్యలో హాజరైనారుమంచి దేశంగా మార్చాల్సిన బాధ్యత యువకులు పైనే ఉంది .



## దొంగతనాలు అరికట్టేందుకు పంట పొలాల్లో సోలార్ సీసీ కెమెరాలు ఏర్పాటు

### హుజూర్ నగర్ సీఐ చరమందరాజు సరికొత్త ప్రయోగం.

హుజూర్ నగర్, మే, 3 (వాయిస్ టుడే ప్రతినిధి) : పంట పొలాల్లో దొంగతనాలను అరికట్టేందుకు ప్రత్యేకంగా సోలార్ సీసీ కెమెరాలు ఏర్పాటు చేసినట్లు హుజూర్ నగర్ సీఐ చరమందరాజు తెలిపారు. ఆదివారం గరిడేపల్లి మండలంలోని అప్పన్నపేట కీతవారిగూడెం గ్రామాల శివారులో ఉన్న బృందావన్ ఫంక్షన్ హాల్ సమీపంలో ఏర్పాటుచేసిన సీసీ కెమెరాలను గరిడేపల్లి ఎస్ఐ,చలి కంటి నరేష్ తో కలిసి ఆయన పరిశీలించారు. ఇటీవల కీతవారిగూడెం అప్పన్నపేట గ్రామ శివారు పంట పొలాల్లో రైతులకు సంబంధించిన మోటర్లు, కేబుల్ వైర్లు దొంగతనాలు జరుగుతున్న నేపథ్యంలో వాటిని అరికట్టే భాగంలో ఈ సీసీ కెమెరాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు.రాత్రి వేళ పంట పొలాల్లో యంత్ర పరికరాలు, మోటార్లు, స్టార్టర్ల దొంగతనాలతో బెంబేలెత్తిపోతున్న అన్నదాతలకు సాంకేతికత అండగా నిలిచింది. వరుస దొంగతనాలను అరికట్టేందుకు సీఐ చరమందరాజు ఆధ్వర్యంలో పోలీసులు సరికొత్త ప్రయోగానికి శ్రీకారం చుట్టారు. వ్యవసాయ క్షేత్రాల్లో సొంత ఖర్చులతో ప్రత్యేక సోలార్ సీసీ కెమెరాలను ఏర్పాటు చేసి రైతులకు భరోసా కల్పించారు.వ్యవసాయ క్షేత్రాల్లో ఈ వ్యవస్థ పనితీరును సీఐ స్వయంగా రైతులకు వివరించారు. దొంగతనాల భయంతో రాత్రంతా పొలాల వద్దే జాగారం చేయాల్సిన అవసరం ఇకపై ఉండదని ఆయన పేర్కొన్నారు.ఇతర ప్రాంతాల్లోని రైతులు కూడా తమ పొలాల్లో ఇలాంటి వ్యవస్థలను ఏర్పాటు చేసుకోవడం ద్వారా ఆస్తి నష్టాన్ని నివారించుకోవచ్చని ఈ సీసీ కెమెరాలు సోలార్ ద్వారా పనిచేసే విధంగా ఏర్పాటు చేసినట్లు సీఐ రైతులకు వివరించారు.

## ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్, కౌన్సిలర్‌కు పట్టణ పార్టీ అధ్యక్షులకు ఘన సన్మానం



హుజూర్ నగర్: మే, 3,( వాయిస్ టుడే ప్రతినిధి): హుజూర్ నగర్ పట్టణంలోని వర్తక సంఘం బిల్డింగ్ నందు ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు వీరుమళ్ళ వెంకట నరసింహ రావు (అయ్యప్ప ) మరియు గౌరవ అధ్యక్షులు ఉప్పల రమేష్ మరియు ప్రధాన కార్యదర్శి మైలవరపు నాగేశ్వరరావు వారి కమిటీ చేతుల మీదుగా హుజూర్ నగర్ మున్సిపల్ చైర్మన్ దొంతగాని శ్రీనివాస్ గౌడ్ మరియు వైస్ చైర్మన్ తన్నీరు మల్లికార్జున రావు హుజూర్నగర్ కాంగ్రెస్ పార్టీ టౌన్ అధ్యక్షులు గెల్లి రవి 19వ వార్డు కౌన్సిలర్ వల్లపు దాసు కృష్ణ గౌడ్ ని ఆర్యవైశ్య సంఘం తరపున శాలువాలు పూలమాలతో ఘనంగా సన్మానించడం జరిగింది . ఈ కార్యక్రమంలో చైర్మన్ దొంతగాని శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ ఆర్యవైశ్యుల అభివృద్ధికి గౌరవ మంత్రివర్యులు ఉత్తమ్ కుమార్ రెడ్డి సహాయ సహకారాలు ఎల్లప్పుడూ అందిస్తున్నారు అన్నారు మరియు మున్సిపల్ పాలకవర్గం కూడా మీకు అందుబాటులో ఉంటూ మీ వ్యాపార కార్యకలాపాలలో ఎలాంటి ఆటంకాలు కలగకుండా చూస్తామని చెప్పారు. మెయిన్ రోడ్డు షాపుల వద్ద పార్కింగ్ ఇబ్బందులు లేకుండా చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో వర్తక సంఘం కోశాధికారి వెచ్చరాధాకృష్ణ నాయకులు కమిటీ సభ్యులు పాల్గొని మున్సిపల్ చైర్మన్ మరియు వైస్ చైర్మన్ మరియు టౌన్ ప్రెసిడెంట్ కౌన్సిలర్లకు కృతజ్ఞతలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో ఆనంద్, రఘు, మల్లికార్జున రావు వి రమేష్, సుబ్బారావు, పాల్గొన్నారు.

# లక్ష్యాన్ని నిర్దేశించుకుని సాధించాలి

### ఇంటర్ భవిష్యత్తుకు పునాది

### 'పది' ఉత్తీర్ణులకు సన్మాన సభలో మేయర్ గణేష్



పాల్వంచ : మే 3 వాయిస్ టుడే: ఇంటర్ లోనే ఒక లక్ష్యాన్ని ఏర్పరచుకొని సాధించేందుకు కృషి చేయాలని, తల్లిదండ్రుల కష్టాన్ని వృధా చేయవద్దని కొత్తగూడెం కార్పొరేషన్ మేయర్ మూడ్ గణేష్ విద్యార్థులకు సూచించారు. కార్పొరేషన్ పరిధిలోని 8వ డివిజన్ లోని శ్రీనివాస కాలనీ, బంజారా కాలనీ, కుంటినాగులగూడెం పరిధిలో 10వ తరగతి ఉత్తీర్ణులైన విద్యార్థులకు ఏర్పాటు చేసిన సన్మాన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. 10వ తరగతి తర్వాత ఇంటర్, పాలిటెక్నిక్, సాంకేతిక కోర్సులు అభ్యసించవచ్చని, కానీ ఇంటర్ భవిష్యత్తుకు పునాది అని తల్లిదండ్రుల కష్టాన్ని గుర్తించి విద్యార్థులు చెడు అలవాట్లు దరిచేరనీయవద్దన్న రు. చదువు పైన మాత్రమే దృష్టి సారించాలని, ఒక లక్ష్యం నిర్దేశించుకొని సాధించేందుకు క్రమశిక్షణ, పట్టుదల, అంకితభావంతో చదవాలని అప్పుడే విజయం సాధ్యమవుతుందని తెలిపారు. చదువు, ఆరోగ్యం, ఆటలు, మంచి ఆహారపు అలవాట్లు ఇవే మన జీవితానికి ముఖ్యమని మంచి మార్కులు సాధించిన విద్యార్థులు భవిష్యత్తులో ఉన్నత ఉద్యోగాలలో స్థిరపడి పుట్టిన ఊరుకు పేరు ప్రఖ్యాతలు తేవాలని ఆకాంక్షించారు. డిప్యూటీ మేయర్ సిరిపురపు లలితా కుమారి మాట్లాడుతూ 10వ తరగతి పాసై కళాశాలలో అడుగుపెడుతున్న విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు. బాలికలు బాలురలతో సమానంగా పోటీ పడి చదువుతున్నారని, విద్య తో పాటు మంచి స్నేహితులను ఎంచుకోవాలని సూచించారు, మంచి స్నేహాలే మన జీవితానికి విజయ సోపానాలని కష్టపడి, ఇష్టపడి చదివి కన్నవారి ఆశయాలను సాధించాలని కోరారు. బీ ఆర్ ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కాంపెల్లి కనకేష్ పటేల్ మాట్లాడుతూ మన డివిజన్ 10వ తరగతి పాసై పై చదువులకు వెళ్ళే పేద విద్యార్థులకు అవసరమున్న వారికి పాఠ్య పుస్తకాలు అందజేస్తానని హామీ ఇచ్చారు. చదువు మాత్రమే మన జీవితాన్ని , మన స్థాయిని మార్చుతుంది అని అందరూ చక్కగా చదివి ఊరుకు పేరు తేవాలన్నారు.

అనంతరం విద్యార్థులకు శాలువా కప్పి , సన్మానించి జ్ఞాపికను అందజేశారు. విద్యార్థులను ప్రోత్సహించాలని చేపట్టిన ఈ కార్యక్రమ నిర్వాహకులు కాకటి రవీందర్, యమ్మన దుర్గాభవానిలను ఈ సందర్భంగా అభినందించి, సన్మానించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు అడుసుమిల్లి సాయిబాబు, వీసం శెట్టి పూర్ణచంద్రరావు, సీపీఐ జిల్లా నాయకులు ఉప్పుశెట్టి రాహుల్, కంపెల్లి కనకేష్ , యమ్మన భానుతేజ, నిశాంత్ చౌదరి, కొత్తపల్లి వంశీ, కాక టి నాగేంద్ర బాబు, కాకటి సతీష్, గంగపురి శివ, గంగపురి మురళి, విద్యార్థుల తల్లిదండ్రులు , తదితరులు పాల్గొన్నారు.

Printed by Published by : **Kotha Laxman** on behalf of Kotha Laxman, printed at and published at 10-5-336/2-1, Kishan Nagar, **Editor: Kotha Laxman.**